CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 108 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 24 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :108 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 24 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఐటీ విప్లవం తర్వాత క్వాంటం విప్లవం..
# దానికి ఏపీనే నాయకత్వం

- అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్న సీఎం
- వచ్చే రెండేళ్లలో ఏపీలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు ఉత్పత్తి చేస్తామని ప్రకటన
- లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలనేది ప్రభుత్వ ప్రణాళిక అన్న చంద్రబాబు
- విశాఖ డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా మారుతోందని వ్యాఖ్య
- క్వాంటం, ఏఐ, గ్రీన్ హైడ్రోజన్‌తో ఫ్యూచర్ రెడీ ఏపీ నిర్మాణమని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:"క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. క్వాంటం టెక్నాలజీ, భారత విజ్ఞాన చరిత్ర, దేశ-రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక దిశపై సమగ్రంగా వివరిస్తూ, అమరావతిని భారత క్వాంటం వ్యాలీగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజెంటేషన్ ద్వారా క్వాంటం ప్రోగ్రామ్‌లోని కీలక అంశాలను వివరించిన సీఎం, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే.. భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతి**

25 ఏళ్ల క్రితమే ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేసిన చంద్రబాబు, అదే తరహాలో ఇప్పుడు క్వాంటం రంగంలోనూ ముందడుగు వేస్తున్నామని చెప్పారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఉన్నట్లే, భారత్‌కు క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉందని, క్రీస్తుపూర్వం 2500 నాటికే అర్బన్ ప్లానింగ్, జీరో ఆవిష్కరణ, అడ్వాన్స్ అస్ట్రానమీ వంటి రంగాల్లో భారత్ ప్రపంచానికి దారి చూపిందని వివరించారు.

ఒకప్పుడు ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటా భారత్‌దేనని, 'బంగారు పిచ్చుక'గా పేరొందిన దేశం ఇప్పుడు ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం తర్వాత టెక్నాలజీ ఆధారిత సేవల రంగంలో భారత్ విప్లవం సాధించిందని చెప్పారు. గూగుల్‌కు సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్‌కు సత్య నాదెళ్ల, ఐబీఎంకు అరవింద్ కృష్ణ వంటి భారతీయులే నాయకత్వం వహించడం దేశ ప్రతిభకు నిదర్శనమన్నారు.

వివరాలు 2లో..

## ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు

క్వాంటం కంప్యూటింగ్ వైద్యం, విద్యుత్, వ్యవసా యం, వాతావరణ అంచనాలు, మెటీరియల్స్ డిస్క వరీ వంటి రంగాల్లో మానవాళికి విప్లవాత్మక మా ర్పులు తీసుకువస్తుందని చెప్పారు. ఏపీ నుంచి ఎవరైనా నోబుల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామ ని గతంలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసిన సీఎం.. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వందకోట్లు ఇస్తామ న్నారు. 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను భారతీయులు అందిపుచ్చుకోవాలని, ఏపీ ఏ టెక్నాలజీ విప్లవానికైనా నాయకత్వం వహిస్తుందన్నారు. విద్యార్థులు ఈ విజన్‌ను అందిపుచ్చుకుంటే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మెడిసిన్ పని చేయకుంటే శస్త్రచికిత్స అవసరం

### అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ



- బంగ్లాతో దౌత్యానికి సమయం దాటి పోయింది శస్త్ర చికిత్స అవసరమన్న హిమంత
- చికెన్స్ నెక్‌'ను భారత్ కాపాడుకోవాల్సి ఉందని వ్యాఖ్య
- ఆందోళన అంతా వ్యూహాత్మకంగా కీలకమైన చికెన్స్ నెక్ గురించేనని వ్యాఖ్య

వివరాలు 2లో..

## చైనా, పాకిస్థాన్‌తో వివాదాలు..

### యుద్ధాలకు సిద్ధంగా ఉండాలని సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

- ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయన్న అనిల్ చౌహాన్
- ఇద్దరు ప్రత్యర్థులు అణుసామర్థ్యం కలిగి ఉన్నారన్న సీడీఎస్
- ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని వ్యాఖ్య

వివరాలు 2లో..





## సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు

- పీకుడు భాష ప్రజలకు ఉపయోగపడదన్న బొత్స
- ప్రభుత్వం ఫెయిల్ అయిందని వ్యాఖ్య
- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో పీకుడు డైలాగులు వినిపించ వచ్చని, కానీ, ఇలాంటి డైలాగులు ప్రజలకు ఉపయోగపడవని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీల పీపీపీలపై మాట్లాడితే చర్యలు ఉంటాయంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాదని జోస్యం చెబుతున్నారని విమర్శిం చారు. పీకుడు భాష డైలాగులకు పనికొస్తాయే కానీ, ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అన్నారు. చేవ, సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారని, చేతలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని... అయితే, అది ఏ సంవత్సరమో ఆయన చెప్పలేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎదుటి వ్యక్తిని తూలనాడటం రాజకీయాల్లో మంచిది కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఫెయిల్ అయిందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మారు వేషాల్లో వెళ్లి పరిశీలిస్తే ప్రజల సమస్యలు వారికి అర్థమవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

వివరాలు 2లో..

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- ఏవోబీ సరిహద్దులో లొంగిపోయిన 22 మంది మావోలు
- లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు
- లొంగిపోయిన మావోయిస్టులపై రూ.2.18 కోట్ల రివార్డు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ఆరుగురు ఏరియా

వివరాలు 2లో..

## ఏపీ లాయర్లకు గుడ్ న్యూస్.. రూ.5.60 కోట్ల సంక్షేమ సాయం మంజూరు

- 54 మంది న్యాయవాదుల కుటుంబాలకు మరణానంతర ప్రయోజనాలు
- 137 మందికి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం
- నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ

పెన్ పవర్ డెస్క్:ఏపీలో న్యాయవాదులకు ఏపీ బార్ కౌన్సిల్ న్యాయవాదుల సంక్షేమ కమిటీ గుడ్‌న్యూస్ చెప్పింది. లాయర్లకు మరణానంతర ప్రయోజనాలు, వైద్య ఖర్చులు, పదవీ విరమణ ప్రయోజనాల కింద ఆర్థిక సాయం అందించేందుకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ కమిటీ ఆమోదించింది. ఈ మేరకు నిర్వహించిన

వివరాలు 2లో..



## శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

- అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లనున్న ఎల్‌వీఎం3-ఎం6
- శ్రీహరికోటలో 24 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభం
- ఉదయం 8.54 గంటలకు నింగిలోకి ఎగరనున్న రాకెట్

వివరాలు 2లో..



## ఏపీలో క్వాంటం కోర్సులు...

### ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ



- యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు
- పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటుకు ఆదేశం
- ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- 50 వేల మంది టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణకు లక్ష్యం
- 2026 జనవరిలో స్టూడెంట్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహణకు నిర్ణయం

వివరాలు 2లో..

## బంగ్లాదేశ్ లో అరాచకం... మళ్లీ సైనిక పాలన భయాలు!

- శాంతిభద్రతల వైఫల్యంతో యూనస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- దేశంలో మళ్ళీ సైనిక పాలన వస్తుందనే బలపడుతున్న ఆందోళనలు
- గతంలో పలు సైనిక తిరుగుబాట్లను చూసిన బంగ్లాదేశ్ చరిత్ర
- బంగ్లా అంతర్గత వ్యవహారాల్లో పాకిస్థాన్ ఐఎస్ఐ జోక్యంపై ఆరోపణలు
- భారత ఆస్తులకు రక్షణ కల్పిస్తామని ఆర్మీ చీఫ్ నుంచి హామీ



వివరాలు 2లో..

## కూటమి చెప్పేవన్నీ అబద్ధాలేనని ఆర్బీఐ డేటా చెబుతోంది

- తమ పాలనపై టీడీపీ-జనసేన అబద్ధాలు చెబుతోందన్న జగన్
- ఆర్బీఐ లెక్కల ప్రకారం పారిశ్రామిక వృద్ధిలో ఏపీ అగ్రస్థానంలో ఉందని వెల్లడి
- పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన అంబటి రాంబాబు
- మెడికల్ కాలేజీల స్కామ్ భయంతోనే పవన్ వ్యాఖ్యలని ఆరోపణ

వివరాలు 2లో..



## నటుడు శివాజీకి మహిళా కమిషన్ నోటీసులు

- చిక్కుల్లో పడిన నటుడు శివాజీ
- హీరోయిన్ల డ్రెస్సింగ్ పై వివాదాస్పద వ్యాఖ్యలు
- సోషల్ మీడియాలో శివాజీపై వెల్లువెత్తిన విమర్శలు
- రంగంలోకి దిగిన తెలంగాణ మహిళా కమిషన్
- కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన చైర్‌పర్సన్ నేరెళ్ల శారద



వివరాలు 2లో..

## వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

- డిసెంబర్ 30, 31, జనవరి 1న ఈ-డిప్ టోకెన్లు ఉన్నవారికే దర్శనం
- జనవరి 2 నుంచి 8 వరకు టోకెన్లు లేనివారికి సర్వదర్శనం
- టోకెన్లు లేకున్నా తిరుమలకు రావొచ్చని స్పష్టం చేసిన టీటీడీ

వివరాలు 2లో..



# బంగ్లాదేశ్ లో అరాచకం... మళ్లీ సైనిక పాలన భయాలు!

బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితులు మరోసారి సంక్షోభంలో కూరుకుపోయాయి. ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో ఘోరంగా విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దేశ పరిపాలన మరోసారి సైన్యం చేతుల్లోకి వెళుతుందేమోనన్న ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా పెరిగిపోయిన హింసాత్మక ఘటనలు, అరాచక పరిస్థితులు ఈ వాదనలకు మరింత బలం చేకూరుస్తున్నాయి.దేశంలో నెలకొన్న హింసాత్మక పరిస్థితులపై మాజీ మంత్రి అమీర్ ఖుస్రు మహమూద్ చౌదరి వంటి నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యం కాదని, 'మాబోక్రసీ' (మూకల పాలన)గా మారిందని ఆయన ఆరోపించారు. ఇటీవల చట్టోగ్రామ్‌లోని భారత కాన్సులేట్‌పై జరిగిన దాడి ఈ ఆరోపణల తీవ్రతను తెలియజేస్తోంది. మధ్యంతర ప్రభుత్వం విఫలమవడం వల్లే దేశంలో శాంతిభద్రతలు క్షీణించాయని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లాం ఆలంగీర్ ఆరోపించారు. 2026 ఫిబ్రవరిలో జరగనున్న కీలకమైన సార్వత్రిక ఎన్నికలు, దేశవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణకు ముందు భద్రతా వైఫల్యాలు సైనిక జోక్యానికి దారితీయవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.బంగ్లాదేశ్ చరిత్రను పరిశీలిస్తే సైనిక తిరుగుబాట్లు కొత్తేమీ కాదు. 1971లో పాకిస్థాన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన నాటి నుంచి డజనుకు పైగా తిరుగుబాట్లు, కుట్రలు జరిగాయి. 1975 ఆగస్టులో దేశ జాతిపిత షేక్ ముజిబుర్ రెహ్మాన్‌ను ఆయన కుటుంబంతో సహా సైన్యం దారుణంగా హత్య చేసి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఆ తర్వాత దేశం ఏళ్లపాటు అస్థిరతలో మగ్గింది. లెఫ్టినెంట్ జనరల్ జియావుర్ రెహ్మాన్ అధికారంలోకి వచ్చి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)ని స్థాపించారు. కానీ 1981లో ఆయన కూడా సైనిక అధికారుల చేతిలో హత్యకు గురయ్యారు. అనంతరం 1982లో జనరల్ హుస్సేన్ మహమ్మద్ ఇర్షాద్ రక్తపాతరహిత తిరుగుబాటుతో అధికారాన్ని చేజిక్కించుకుని, 1990 వరకు నియంతలా పాలించారు.ప్రస్తుత పరిస్థితులపై సైనిక తిరుగుబాటు జరగవచ్చంటూ వస్తున్న వార్తలను బంగ్లాదేశ్ సైన్యం ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (×ూ్రా=) విభాగం ఖండించింది. సైన్యం ఐక్యంగా, రాజ్యాంగబద్ధమైన విధులకు కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. అయితే, ఇటీవల కాలంలో బంగ్లాదేశ్‌లో పాకిస్థాన్, ముఖ్యంగా దాని గూఢచార సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు పెరిగాయన్న నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొద్ది నెలల క్రితం ఐఎస్ఐ కమాండర్ ఒకరు ఢాకాలో పర్యటించడం ఈ అనుమానాలకు తావిస్తోంది. బంగ్లాదేశ్‌ను మరింత అస్థిరపరిచేందుకు ఇస్లామాబాద్ ప్రయత్నించే అవకాశాన్ని తోసిపుచ్చలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ పరిణామాల మధ్య, బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ ఇటీవలే భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదికి ఫోన్ చేసి మాట్లాడారు. బంగ్లాదేశ్‌లోని భారత ఆస్తులన్నింటికీ పూర్తి భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీ ప్రస్తుతానికి కొంత ఉపశమనం కలిగించినా, యూనస్ ప్రభుత్వం శాంతిభద్రతలను అదుపులోకి తేలేకపోతే సైన్యం జోక్యం అనివార్యమనే భయాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి

## ఎడిటర్ వ్యూ

## సవాలు విసురుతున్న యురేనియం

భూగర్భజలాల్లో, బాలింతల పాలల్లో యురేనియం స్థాయిలు ఇటీవలి పరిశోధనల్లో బయటపడడం శాస్త్రవేత్తల నుంచి వైద్య నిపుణుల వరకు ఆందోళన కలిగిస్తోంది. దీని రేడియో ధార్మిక ప్రభావం కన్నా దాని రసాయన విషప్రభావమే ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో యురేనియం స్థాయిలను తగ్గించడం ప్రభుత్వవర్గాలకు ఒక సవాలుగా మారింది. సహజంగా లభించే యురేనియం ఇటీవల దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో రెండు సార్లు బయటపడింది. దేశరాజధాని ఢిల్లీలో భూగర్భ జలాల్లో యురేనియం స్థాయిలు ఎక్కువగా ఉన్నాయని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు (సిజిడబ్ల్యుబి) అధ్యయనంలో తేలింది. బీహార్‌లో ఎఐఐఎంఎస్ పరిశోధకులు, మహావీర్ క్యాన్సర్ సంస్థాన్ తల్లుల స్తన్యపాలల్లో కూడా యురేనియం అత్యధికంగా ఉన్నట్టు కనుగొన్నారు. ఈ రెండు అధ్యయనాలు ఈ యురేనియం స్థాయిలు పెరిగిపోతుండడాన్ని తీవ్రంగా పరిగణించి అత్యవసర చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నాయి. ఢిల్లీలో సేకరించిన 83 భూగర్భజలాల నమూనాల్లో 24 నమూనాలు బిఐఎస్ స్థాయిలకు మించి యురేనియం ఉందని సిజిడబ్లుబి వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం లీటరు నీటిలో 30 మైక్రోగ్రాముల వరకు యురేనియం పరిమితి ఫరవాలేదు. సహజ యురేనియం వాయువ్య భారతం లోని రాళ్లల్లో ఉంటుంది. హైడ్రోలాజికల్ పరిస్థితుల్లో రాళ్లలోంచి కరిగికరిగి నీటివనరుల్లో చివరకు భూగర్భ జలాల్లో కలుస్తుంది. పారిశ్రామిక వ్యర్థాలు, రసాయన ఎరువుల వాడకం వంటి కారణాల వల్ల యురేనియం ఆహార గొలుసులోకి చేరుకునే అవకాశం ఉంది. దీని కచ్చితమైన మూలాన్ని తెలుసుకోవడానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిశోధనలు చేస్తోంది. నైట్రేట్, ఫ్లోరైడ్, స్లైనిటీ, భారీ లోహాలు కూడా అనేక ప్రాంతాల్లో ఎక్కువస్థాయిల్లో కనిపించాయి. దీనిని బట్టి నీటివనరులపై ఈ లోహ మూలకాల ప్రభావం పెరిగిందని బయటపడింది. బీహార్‌లోని ఆరు జిల్లాలకు చెందిన దాదాపు 40మంది బాలింతల తల్లిపాల నమూనాల్లో యురేనియం ఉన్నట్టు పరిశోధనల్లో తేలింది. అన్ని నమూనాల్లో యురేనియం (యు238) ఉన్నట్టు ఎయిమ్స్ ఢిల్లీకి చెందిన డాక్టర్ అశోక్‌వర్మ వెల్లడించారు. దీని గాఢత 0 నుంచి 5.25 మైక్రోగ్రాములు, లీటరు మధ్య నమోదైంది. దాదాపు 70% శిశువుల్లో యురేనియం ప్రభావం వల్ల అనేక అనారోగ్య సమస్యలువచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తల అంచనా.అయితే బాలింతల పాలల్లో యురేనియం స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ వాటిని తాగే శిశువులు దీర్ఘకాలంలో క్యాన్సరేతర సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని, దీనివల్ల తల్లుల ఆరోగ్యం పైనా ప్రభావం పడే అవకాశం ఉన్నట్టు గుర్తించామని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే బీహార్ బాలింతల పాలలో గుర్తించిన యురేనియం స్థాయిలు సురక్షితమైన పరిమితుల్లోనే ఉన్నాయని అంటున్నారు. వాస్తవానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతించిన పరిమితి కంటే తాగునీటి లోనే దాదాపు ఆరు రెట్లు ఎక్కువగా యూరేనియం స్థాయిలు ఉన్నాయని బయటపడింది. ముఖ్యంగా బీహార్‌లోని ఖగారియా జిల్లాలో యురేనియం సగటు స్థాయి అత్యధికంగా ఉండగా, కటిహార్‌లో ఒకే నమూనాలో అత్యధిక గాఢత నమోదైంది. అయితే తల్లిపాలలో యురేనియం స్వల్ప మోతాదులో ఉన్నప్పటికీ శిశువులకు ఎలాంటి ప్రమాదం ఉండదని మరికొందరు పరిశోధకులు అంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఒ) తాగు నీటిలో యురేనియం కోసం నిర్దేశించిన పరిమితి 30 మైక్రోగ్రాములు/లీటరు. తల్లిపాల నమూనాల్లో లభించిన స్థాయి (గరిష్టంగా 5.25 మైక్రోగ్రాములు/ లీటరు) ఈ డబ్లుహెచ్ఒ ప్రమాణం కంటే చాలా తక్కువగా ఉంది. శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం తల్లి శరీరంలోకి చేరిన యురేనియంలో ఎక్కువ భాగం మూత్రం ద్వారానే బయటకు వెళ్లిపోతుంది. తల్లిపాల లోకి చేరే యురేనియం శాతం చాలా తక్కువగా ఉంటుందని తెలుస్తోంది. భూగర్భజలాల్లో యురేనియం ఉన్నట్టయితే రేడియో ధార్మిక లక్షణాల కన్నా రసాయన కాలుష్యం ఎక్కువగా పెరుగుతుందని చెబుతున్నారు. మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఏర్పడుతుంది. యురేనియం గనుల్లో పనిచేసేవారికి, యురేనియం ప్రాసెసింగ్ ప్లాంట్లలో పనిచేసే వారికి మూత్రపిండాలు దెబ్బతినే సమస్య ఏర్పడుతుంది. యురేనియం తక్కువ స్థాయిలో ఉన్న నీటిని తాగిన వారికి రేడియేషన్ కన్నా, రసాయన విష ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఢిల్లీలోని భూగర్భజలాల్లో రేడియో ధార్మికత బలహీనంగా కనిపించినా, మూత్రపిండాల కణాలపై దాని విష తీవ్రప్రభావమే దేశంలో తీరని సమస్యగా ఉంటోంది. యూరప్ లోని కొన్ని ప్రాంతాల్లో పర్యావరణ పరంగా ప్రేరేపితమైన మూత్రపిండాల వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా గాలి కాలుష్యం, కొన్ని రసాయనాలకు గురికావడం మూత్రపిండాల వ్యాధులకు దోహదం చేస్తున్నట్టు పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆహారం, తాగునీటిద్వారా యురేనియం లోపలికి ప్రవేశించడం సర్వసాధారణమే అయినప్పటికీ దుమ్ముధూళి పీల్చడం ద్వారా లేదా గాయపడిన చర్మం ద్వారా కూడా యురేనియం శరీరంలోకి ప్రవేశిస్తుంది. లోపలికి వెళ్లిన తరువాత ప్రధానంగా మూత్రపిండాలపైనే యురేనియం ప్రభావం మొదట కనిపిస్తుంది. ప్రధానంగా మూత్ర నాళికలను పాడు చేస్తుంది. దాంతో అవి పనిచేయకుండా పోతాయి. యురేనియం అత్యధిక స్థాయిల్లో ఉంటే క్రమేణా కాలేయం, ఊపిరితిత్తులు, నాడీవ్యవస్థలకు హాని కలిగిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. ఊపిరితిత్తుల్లో వాపు కనిపిస్తుంది. బరువు తక్కువ శిశువులు జన్మించడం లేదా నెలలు నిండకముందే ప్రసవించడం వంటి సంతానోత్పత్తి సమస్యలు ఎదురవుతాయి.

## మెడిసిన్ పని చేయకుంటే శస్త్రచికిత్స అవసరం

బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఆందోళన, అశాంతిపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా స్పందించారు. ఆ దేశంతో దౌత్యానికి సమయం మించిపోయిందని, ఇక శస్త్రచికిత్స అవసరమని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆందోళన అంతా వ్యూహాత్మకంగా కీలకమైన 'చికెన్స్ నెక్' గురించేనని ఆయన అన్నారు. దౌత్యం, ఇతర మార్గాల ద్వారా 20 నుంచి 22 కిలోమీటర్ల భూభాగాన్ని భారత్ కాపాడుకోవాల్సి ఉందని వ్యాఖ్యానించారు. మందులు పని చేయనప్పుడు ఆపరేషన్ అవసరమవుతుందని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ గతంలో చైనా పర్యటన సందర్భంగా 'చికెన్స్ నెక్' గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలోని ఈశాన్య ప్రాంతంలోని ఏడు రాష్ట్రాలను 'సెవెన్ సిస్టర్స్' అంటారని, అవి బంగ్లాదేశ్‌తో సముద్రం తీరం లేని రాష్ట్రాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. వారు సముద్రానికి చేరుకోవడానికి మరో మార్గం లేదని, ఈ ప్రాంతంలో సముద్రానికి మేమే రక్షకులం కాబట్టి చైనా ఆర్థిక బేస్‌ను విస్తరించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. చికెన్స్ నెక్ కారిడార్ పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి భూభాగంలో ఉంది. చికెన్స్ నెక్ అంటే కోడి మెడ వంటి సన్నని భాగం అని అర్థం. అరుణాచల్ ప్రదేశ్, అసోం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాలను భారతదేశంతో కలిపే ఈ భాగం సన్నగా కోడి మెడ భాగంలా ఉంటుంది కాబట్టి చికెన్స్ నెక్ అంటారు. ఈ ప్రాంతంలో కొంత భాగం 20 నుండి 22 కిలో మీటర్ల వెడల్పు మాత్రమే ఉంటుంది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లకు అది దగ్గరలో ఈ చికెన్స్ నెక్ ఉంది.

## చైనా, పాకిస్థాన్‌తో వివాదాలు..

స్వల్పకాలిక, దీర్ఘకాలిక యుద్ధాలకు భారత్ సంసిద్ధంగా ఉండాలని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అణు సామర్థ్యం కలిగిన చైనా, పాకిస్థాన్ నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఐఐటీ బాంబేలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయని గుర్తు చేశారు.భారత్‌కు ఇద్దరు ప్రత్యర్థులు ఉన్నారని, ఆ రెండు దేశాలు అణ్వాయుధ సామర్థ్యం కలిగి ఉన్నాయని ఆయన తెలిపారు. ఆ దేశాల నుంచి వచ్చే ఎలాంటి సవాలునైనా ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలని అన్నారు. గతంలో నిర్వహించిన ఆపరేషన్ల మాదిరిగానే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి స్వల్ప, దీర్ఘకాలిక ఘర్షణలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఇప్పటికే కొనసాగుతున్న సరిహద్దు వివాదాల కారణంగా భూతల ఘర్షణల్లో పోరాడేందుకు సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. అయితే వీటిని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, హైపర్ సోనిక్స్, రోబోటిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్ యుద్ధ తీరును మారుస్తున్నాయని అన్నారు.

## వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. దర్శనాల షెడ్యూల్‌పై ఆయన స్పష్టతనిస్తూ, భక్తులు ఎలాంటి అపోహలకు గురికావొద్దని కోరారు. డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో ఈ-డిప్ టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆ మూడు రోజుల్లో టోకెన్లు లేని వారికి దర్శనం ఉండదని, అయితే జనవరి 2 నుంచి 8 వరకు సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా దర్శించుకోవచ్చని తెలిపారు.
టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావొద్దని చెప్పే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు. దర్శనం లేనప్పటికీ, తిరుమల క్షేత్రానికి వచ్చే భక్తులను ఎవరూ అడ్డుకోరని భరోసా ఇచ్చారు. నకిలీ దర్శనం టికెట్ల అమ్మకాల వంటి ఘటనల నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భక్తుల రద్దీని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు వివరించారు. మంత్రుల సబ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో వ్యవహరించి, ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు.

## కూటమి చెప్పేవన్నీ అబద్ధాలేనని ఆర్బీఐ డేటా చెబుతోంది

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ ఐదేళ్ల పాలనలో (2019-24) పారిశ్రామిక రంగంలో రాష్ట్ర పనితీరుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన గణాంకాలతో, కూటమి నేతల అబద్ధాలు బట్టబయలయ్యాయని తెలిపారు.
'ఎక్స్' వేదికగా స్పందించిన జగన్, వైసీపీ ప్రభుత్వం 'బ్రాండ్ ఏపీ'ని నాశనం చేసిందని, పెట్టుబడిదారులను తరిమేసిందని టీడీపీ-జనసేన నిరంతరం ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఆరోపణల్లో కొంచెమైనా నిజం ఉండి ఉంటే పారిశ్రామిక రంగంలో ఏపీ పనితీరు దారుణంగా ఉండేదని, కానీ వాస్తవాలు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం 2019-24 మధ్య తయారీ రంగంలో స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, దేశంలో ఐదో స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. అలాగే, పారిశ్రామిక వృద్ధిలో కూడా దక్షిణాన మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. "ఇది బ్రాండ్ ఏపీని నాశనం చేయడమా? లేక పరివర్తనాత్మక నాయకత్వంతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమా?" అని జగన్ ప్రశ్నించారు.

**పవన్ రౌడీ భాష మాట్లాడుతున్నారు: అంబటి రాంబాబు**

ఇదిలా ఉండగా, వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ ప్రసంగాలు దూకుడుగా, గందరగోళంగా ఉంటున్నాయని, ఆయన మాటలు ఆయనకే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పవన్ రౌడీ భాష మాట్లాడటం తగదని హితవు పలికారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ స్కామ్‌పై భయంతోనే పవన్ తమ పార్టీపై విమర్శలు చేస్తున్నారని అంబటి ఆరోపించారు. చంద్రబాబు ఈ కాలేజీలను తన అనుచరులకు కట్టబెట్టాలని చూస్తున్నారని, ఈ వ్యవహారంలో పవన్‌కు కూడా వాటా ఉందేమోనన్న అనుమానం కలుగుతోందని ఆయన అన్నారు.

## ఏపీలో క్వాంటం కోర్సులు... ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ

రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. రాష్ట్ర యువతకు భవిష్యత్ సాంకేతికతలో నైపుణ్యాలు అందించేందుకు క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కోర్సులను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించేలా దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.మంగళవారం అమరావతి సచివాలయంలో ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐటీ మద్రాస్ ప్రతినిధులు.. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రతిపాదనలను సీఎంకు వివరించారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు దశల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు తమ యాక్షన్ ప్లాన్‌ను సమర్పించారు.ఈ ప్రతిపాదనలను సమీక్షించిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. "ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా ఆధునిక టెక్నాలజీ అందుబాటులో ఉండాలి. ముఖ్యంగా 7, 8, 9 తరగతుల విద్యార్థులకు క్వాంటం టెక్నాలజీపై అవగాహన కల్పించాలి. ఇందుకోసం అవసరమైన కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి" అని సూచించారు.
ఈ లక్ష్య సాధన కోసం ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. 2026 జనవరి నెలాఖరు నాటికి క్వాంటం టెక్నాలజీలో నైపుణ్యాలు అందించేలా పాఠ్యాంశాలను సిద్ధం చేయాలన్నారు. సుమారు 50 వేల
మందికి పైగా టెక్ విద్యార్థులకు ఈ నూతన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్' (చీఖుజుూ) వేదికను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.విద్యార్థుల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 2026 జనవరి నెలాఖరులో 'స్టూడెంట్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్' నిర్వహించాలని సీఎం నిర్ణయించారు. ఈ సదస్సులో విద్యార్థులు తమ ఇన్నోవేషన్లను ప్రదర్శించే అవకాశం కల్పించనున్నారు. ఇదే సమావేశంలో రాష్ట్రంలో ట్రూ 5జీ సేవల విస్తరణపై బీఎస్ఎన్ఎల్ అధికారులతో కూడా సీఎం సమీక్షించారు. ఈ భేటీలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీ లాయర్లకు గుడ్ న్యూస్.. రూ.5.60 కోట్ల సంక్షేమ సాయం మంజూరు

- మొదటి పేజి తరువాయి

సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుని, మొత్తం రూ.5.60 కోట్లకు పైగా నిధులను న్యాయవాదులు మరియు వారి కుటుంబాలకు మంజూరు చేసింది.ఈ సమావేశంలో హైకోర్టు, ఏపీ న్యాయశాఖ ప్రతినిధులతో పాటు ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథరెడ్డి, సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు, పి. నరసింగరావు పాల్గొన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఒక్కొక్కటిగా పరిశీలించి, ఆమోదం తెలిపారు.మరణానంతర ప్రయోజనాల కింద 54 మంది న్యాయవాదుల కుటుంబాలకు రూ.3.51 కోట్లను మంజూరు చేశారు. అలాగే, తీవ్రమైన అనారోగ్యంతో చికిత్స పొందిన 137 మంది న్యాయవాదులకు వైద్య ఖర్చుల కోసం రూ.1.90 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించనున్నారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద ఏడుగురు న్యాయవాదులకు రూ.19.20 లక్షలు మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని కలిపి మొత్తం రూ.5,60,80,000 నిధులు న్యాయవాదులు మరియు వారి కుటుంబాలకు అందనున్నాయి.
ఈ ఆర్థిక సహాయం న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను కొంతవరకు తగ్గిస్తుందని, వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని సంక్షేమ కమిటీ పేర్కొంది. మంజూరైన నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం, బార్ కౌన్సిల్ తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని పలువురు లాయర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఐటీ విప్లవం తర్వాత క్వాంటం విప్లవం.. దానికి ఏపీనే నాయకత్వం

- మొదటి పేజి తరువాయి

**ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్**

ఏపీ అభివృద్ధి ప్రణాళికలను వివరించిన సీఎం, అమరావతిని నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటం వ్యాలీగా, తిరుపతిని స్పేస్ సిటీగా, విశాఖను డేటా సెంటర్ల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వచ్చే రెండేళ్లలో అమరావతిలోనే క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి ప్రారంభిస్తామని, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే క్వాంటం స్కిల్ ప్రోగ్రామ్‌కు 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం యువత ఆసక్తికి నిదర్శనమన్నారు.

## శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

కొత్త తరం అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లే ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగానికి 24 గంటల కౌంట్‌డౌన్ మంగళవారం శ్రీహరికోటలో ప్రారంభమైనట్లు ఇస్రో ప్రకటించింది. బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైందని, రేపు ఉదయం 8.54 గంటలకు రాకెట్ నింగిలోకి ఎగరనున్నట్లు వెల్లడించింది.ఈ ఉపగ్రహం బరువు సుమారు 6,100 కిలోలు ఉంటుంది. స్పేస్‌పోర్ట్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌వీఎం3-ఎం6 వ్యోమనౌకను ప్రయోగించనున్నట్లు ఇస్రో అధికారులు తెలిపారు. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తోంది.శాటిలైట్ ద్వారా నేరుగా మొబైల్ కనెక్టివిటీ కోసం ఉద్దేశించిన ప్రాజెక్టు ఈ బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా, ఏ సమయంలోనైనా నేరుగా 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, మెసేజ్‌లు, వీడియో ప్రసారాలు చేసేందుకు వీలుగా ఈ ప్రయోగం చేపట్టారు. వాణిజ్య, ప్రభుత్వ అప్లికేషన్లకు సపోర్ట్ చేసేలా దీనిని రూపొందించారు.

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- మొదటి పేజి తరువాయి

కమిటీ సభ్యులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన మవోయిస్టులు పోలీసులకు ఆయుధాలను అప్పగించారు. వీటిలో ఒక ఏకే-47, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, మూడు 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, అలాగే 14 ల్యాండ్‌మైన్‌లు ఉన్నాయి. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.18 కోట్ల రివార్డు ఉంది.తాజా లొంగుబాటు ఏఓబీ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు భారీ ఎదురుదెబ్బ అని పోలీసు అధికారులు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్ట వంటి ప్రత్యేక దాడులను ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్లలో పలువురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హతం కాగా, పెద్ద సంఖ్యలో మావోలు పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

## నటుడు శివాజీకి మహిళా కమిషన్ నోటీసులు

ప్రముఖ నటుడు శివాజీ మహిళల వస్త్రధారణపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన తెలంగాణ మహిళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీ చేసింది.హైదరాబాద్‌లో సోమవారం జరిగిన 'దండోరా' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ ఈ వ్యాఖ్యలు చేశారు. "చీర కట్టుకుంటేనే అందం కానీ, సామాన్లు కనబడేలా బట్టలు వేసుకోవడం కాదు. అలాంటి వాళ్లను చూస్తే దరిద్రపు .. అని తిట్టాలనిపిస్తుంది... పైకి ఎవరూ అనకపోయినా లోపల మాత్రం తిట్టుకుంటారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మాటలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విషయంపై తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద స్పందించారు. శివాజీ వ్యాఖ్యలను తమ లీగల్ టీమ్ పరిశీలించిందని, ఆయనపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. సినిమా వేడుకల్లో మాట్లాడేటప్పుడు నటులు జాగ్రత్తగా ఉండాలని, మహిళలను అవమానించేలా మాట్లాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శివాజీ వ్యాఖ్యలపై గాయని చిన్మయి శ్రీపాద సహా పలువురు సెలబ్రిటీలు, నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళల దుస్తుల ఎంపికపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి స్వేచ్ఛను హరించడమేనని, ఇది తిరోగమన ధోరణిని సూచిస్తుందని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో పెద్ద చర్చకు దారితీశాయి. మహిళా కమిషన్ నోటీసుల నేపథ్యంలో శివాజీ ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

# జీడి రైతులకు మేలు చేద్దాం- గొర్రెలు పెంపకం దారులను ప్రోత్సహిద్దాం



**అనకాపల్లి పెన్ పవర్ డిసెంబర్ 23:**జీడి రైతులకు మేలు చేద్దాం అని అనకాపల్లి జిల్లా ఉద్యానవన అధికారి ఎ. రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం శ్రీరాంపురం గ్రామంలో జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా సిఫా ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గొర్రెలు పెంపకం దారులను ప్రోత్సహిద్దాం అన్నారు. పాలు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఆర్గానిక్ గా పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర లభించడం కోసం నిర్వహించవలసిన విధానాన్ని వివరించారు. సిఫా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పురాతన విత్తనాల ఎగ్జిబిషన్, ఉత్తమ రైతులకు సన్మానించిన తీరు అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి రాజు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రసాద్, మోహన్, సరోజిని, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, సంకల్ప ఆర్ట్ విలేజ్ ప్రతినిధి ఆకుల చలపతి రావు, సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ ఎఫ్ పి ఒ సిఇఒ రామలక్ష్మి , గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు మాట్లాడారు. కోటవురట్ల, లమ్మసింగి, దౌనూరు గ్రామాల కు చెందిన ఆదివాసీ లు, ఆదిమ ఆదివాసీలు, దళిత రైతులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# అనాథ వార్డు - ఆదుకోండి మహాప్రబో,,

- పత్తా లేని కార్పొరేటర్ ! పర్యటనలతో సరిపెడుతున్న అధికారులు
- 12 వ వార్డు సమస్యలు పట్టించుకోని ప్రజా ప్రతినిధులు
- మా వార్డు కన్నా పక్కవార్డులపైనే ప్రేమ ఎక్కువ అంటూన్న స్థానిక ప్రజలు




**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 23:** జీవీఎంసీ జోన్ 2 పరిధి11,13,వార్డులలో అభివృద్ధి జరుగుతుంటే 12వ వార్డు అందుకు బిన్నంగా అభివృద్ధికి దూరంగా ఉన్నది.

అభివృద్ధి అంటే ఎన్నికల హామీలేనా ! అని ప్రజా ప్రతినిధులను అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వార్డులో అక్కడక్కడ జరుగుతున్న కొన్ని అభివృద్ధి పనులు ఏళ్ల తరబడి ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

స్థానిక సమస్యలను పట్టించుకోవాలంటూ కనకదుర్గ నగర్ రాజీవ్ నగర్ ప్రాంత ప్రజలు అనేకమార్లు అధికారులకు స్థానిక నాయకులకు విన్నవించుకున్నా, ఎవరూ పట్టించుకోరు.ప్రధానంగా ఆరిలోవ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్కు ఆనుకుని ఉన్న కనకదుర్గా నగర్ రాజీవ్ నగర్ రహదారి కొన్ని ప్రాంతాలలో శిథిలమై రోడ్డు ప్రయాణం అంటేనే ప్రజలు భయపడుతున్నారు.అసలే ఇరుకు మార్గం ,ఉదయం కాలములో చెప్పనవసరం లేదు ద్విచక్ర వాహనాలు సరరే ,,!నడిచి వెళ్ళడానికి కూడా ఈ ప్రాంతం పలు అడ్డంకులను దాటుకుని రావాల్సి వస్తుంది. వడివడిగా నడిచి వెళ్లే స్కూల్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.సమయానికి ఉద్యోగాలకు వెళ్లవలసిన ప్రైవేట్ ప్రభుత్వ ఉద్యోగస్టులు ఈ థారి ప్రయాణం అంటేనే భయపడుతున్నారు.

పారిశుధ్య కార్మికులుకు ఈ ప్రాంతంలో చెత్తను తరలించడం పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని కాలువల నిర్మాణం చేపట్టాలి, అత్యవసర సమయంలో 108, లేదా ఇతర వాహనాలు రాకపోకలకు అనువుగా రోడ్లు కాలువ నిర్మాణాలు చేపట్టాలని,పలుమార్లు విన్నవించినా ! వింటారు వస్తారు చూస్తారు ఎప్పటిలాగే కథ మొదటికె,,!

సెక్టర్ 3

కనకదుర్గ నగర్ లో సామాజిక భవనం,రోడ్లు,కాలువలు నిర్మించారని స్థానిక ప్రజలు కోరుతున్నారు,రాజీవ్ నగర్ ప్రధాన కాలువలు ఆధునికరించాలని,

ప్రజా ప్రతినిధులు తమ సమస్యలను గుర్తించి స్కరించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పీసా చట్టం వచ్చి పాతికేళ్లయిన ఆదివాసీల

## స్వయంపాలన గ్రామసభల స్ఫూర్తికి తూట్లు

- అమలు నోచుకోని పీసా చట్టం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 23:**పీసా చట్టం అమలులోకి వచ్చి పాతికేళ్లు గడిచినా, ఆదివాసీల స్వయంపాలన గ్రామసభల స్ఫూర్తి మాత్రం నేటికీ పూర్తిగా అమలుకావడం లేదని రింతాడ ఉపసర్పంచ్ మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షులు సోమేశ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.పీసా చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, రాజ్యాంగంలోని అయిదో షెడ్యూలులో పేర్కొన్న నిబంధనల అమలుకు రాష్ట్రాల్లో ఇప్పటికీ సరైన వ్యవస్థాగత యంత్రాంగం సిద్ధం కాలేదన్నారు. దీనివల్ల రాజ్యాంగం కల్పించిన రక్షణ కవచాలు క్రమంగా నిర్వీర్యం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.పీసాతో పాటు ఇతర ఆదివాసీ రక్షణ చట్టాలపై శిక్షణ, అవగాహన కల్పించాల్సిన బాధ్యత వహిస్తున్న రాష్ట్రాల గిరిజన సంస్కృతి, పరిశోధన, శిక్షణ సంస్థలు సరిపడా సిబ్బంది, నిధుల కొరతతో సతమతమవుతున్నాయని తెలిపారు.పీసా చట్టం అమలులోకి వచ్చి పాతికేళ్లు పూర్తైన సందర్భంలోనైనా ఆదివాసీల అభిమతాన్ని గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.కొత్తగా కొలువుతీరిన తెలుగు రాష్ట్రాల్లో పంచాయతీ పీసా పాలకవర్గాలతో ఆదివాసీ ఆవాసాల్లో గ్రామసభల కమిటీలను ఎన్నికల ద్వారా ఎంపిక చేసినప్పటికీ, వారికి చట్టబద్ధ అధికారాలు ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాల్లా ఉంచడం వల్ల స్వయంపాలన గ్రామసభల స్ఫూర్తి దెబ్బతింటోందన్నారు. పీసా చట్టాన్ని సరిగా అమలు చేయకుండా పీసా మహోత్సవాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మహోన్నత లక్ష్యాలతో రూపొందించిన పీసా చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన నిర్లక్ష్యం చూపుతున్నాయని, చట్ట నియమావళి రూపకల్పనలో ఏళ్ల తరబడి చేసిన కాలయాపన వల్ల అసలు లక్ష్యమే నీరుగారిపోయిందన్నారు. గత ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తిగా తుంగలోకి తొక్కిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలు జరిపినప్పటికీ పీసా అమలుపై పెట్టుకున్న ఆశలు నిరాశగానే మిగిలాయని చెప్పారు.షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఏదైనా అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టే ముందు గ్రామసభలను తప్పనిసరిగా సంప్రదించాలని, ప్రభావితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని కేంద్ర చట్టం స్పష్టంగా చెబుతోందన్నారు. అయితే అనేక రాష్ట్రాలు ఈ నిబంధనలను తమకు అనుకూలంగా అన్వయించుకుని గ్రామసభల హక్కులను నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. గనుల లీజులు, నీటిపారుదల నిర్వహణ, అటవీ ఉత్పత్తుల యాజమాన్యం వంటి కీలక అంశాల్లో కేంద్ర చట్ట స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలు చట్ట సవరణలు చేసి గ్రామసభల ఉనికినే అపహాస్యం చేస్తున్నాయని సోమేశ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పీసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రాలకు అవసరమైన వనరులు సమకూర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై కూడా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# యుటిఎఫ్ జిల్లా కోశాధికారి,

# కార్యదర్శిలుగా ఎన్నికైన ఏం ధర్మరావు, జి ప్రసాద్.





- అభినందనలు తెలిపిన ముంచంగిపుట్టు మండల యుటిఎఫ్ శాఖ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 23.** అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి మండలంలోని వనవిహార్ ప్రాంగణంలో యుటిఎఫ్ 4వ జిల్లా కౌన్సిల్ ఆదివారం నిర్వహించబడిన దానిలో ముంచంగిపుట్టు మండల యూటీఎఫ్ శాఖ నుండి మోస్య ధర్మారావు, గల్లెల ప్రసాద్ లకు జిల్లా యుటిఎఫ్ శాఖలో చోటు దక్కాయి. దీంతో ముంచంగిపుట్టు మండల శాఖ యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కౌన్సిల్లో యుటిఎఫ్ ఏఎస్ఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన కే. రఘునాథ్, వి.మహేశ్వరరావులకు, జిల్లా కార్య వర్గానికి అభినందనలు తెలియ జేశారు. మండలంలో పనిచేస్తున్న ఎం ధర్మారావు జిల్లా కోశాధికారిగా, గల్లెల ప్రసాద్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ముంచంగిపుట్టు మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. రాజు ఎస్. గోపిలు మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కార్యవర్గంలో ముంచంగిపుట్టు మండలం నుండి ఇద్దరిని తీసుకోవడం అభినందనీయమని, జిల్లా కార్యక్రమాలతో పాటు ముంచంగిపుట్టు మండలానికి ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై, విద్యారంగ సమస్యలపై పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే యుటిఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని జిల్లాశాఖతో అనుసంధానంగా ప్రతి కార్యక్రమానికి మండల శాఖ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటుందని రాజు, గోపీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు త్రినాధం, ముక్తమ్మ, గౌరవ అధ్యక్షులు చిన్నయ్య, కార్యవర్గం సుబ్బారావు, రఘుమణి, పుండరీ, క్రిష్ణ, లింగన్న, దయానిధి, గాసన్న తదితరులు పాల్గొన్నారు.

# మాంసం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు.

## చెడిపోయిన,కుళ్ళిన,నిల్వ మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు.



**అరకులోయ పెన్ పవర్ 23:**అరకులోయ మండల కేంద్రంలోని మాంసం దుకాణాలపై అరకులోయ మండల పశుసంవర్ధక శాఖ అధికారి శీనయ్య , సిబ్బందితో కలిసి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.చికెన్ , మటన్ దుకాణాల్లో నిలువ ఉంటున్న మాంసాలు విక్రయిస్తున్నారని ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదు మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఉన్న మాంసం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.పలు దుకాణాల వద్దకు వెళ్లి నిబంధనలు పాటిస్తున్నారా లేద నిల్వ ఉంటున్న మాంసాలు విక్రయిస్తున్నార అని ఆరా తీశారు.నాణ్యత ప్రమాణాలు పరిశుభ్రత లేని దుకాణాల యాజమాన్యం పై అసహనం వ్యక్తం చేశారు.దుకాణాల్లో ఉన్నా మాంసపు ముక్కల నమున ను సేకరించి నాణ్యత నిర్ధారణ ల్యాబ్ కు పంపిస్తామని తెలిపారు.నాణ్యత లేని చికెన్ మటన్ మాంసాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈగలు, దోమలు రాకుండా దుకాణాల చుట్టూ జాలి అలాగే అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశంలో బ్లిచింగ్, వాడాలని అన్నారు.వారితో పశు సంవర్ధక శాఖ సిబ్బంది అనంత్, రఘునాథ్, రామ్ లాల్, రఘురాం, సంజీవ రావు, సాల్మన్, మహేష్, సాయి ,సాల్మన్, అభి, పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ వేళ గ్రామస్తులకు వంట సామాగ్రి పంపిణీ



పెదబరడ సర్పంచ్ గోపాల్

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 23** :క్రిస్మస్ పండుగ సందర్భంగా పెదబరడ గ్రామ పంచాయతీ సర్పంచ్ సమిడి గోపాల్. పండుగను పురస్కరించుకుని పంచాయతీ పరిధిలోని సిరిపురం, తెరపల్లి, కృష్ణపురం గ్రామాలకు చెందిన ప్రజలకు వంట సామాగ్రిని (అండాలు, బకెట్లు) ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి మరియు సౌభ్రాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కనీస అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన వివరించారు. పండుగ పూట సామాన్య ప్రజలకు ఉపయోగపడే వస్తువులను వితరణ చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ గోపాల్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు



# గాజువాక మండల రెవెన్యూ కార్యాలయంలో జీవో నెంబర్ 45. మరియు 30. ల పై సమీక్ష నిర్వహించిన :పల్లా

**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 23**

పారిశ్రామిక ప్రాంతం గాజువాక భూ సమస్యకు సంబంధించి జీవో నెంబర్ 45 ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు సంపూర్ణ న్యాయం జరగాలని గాజువాక నియోజవర్గ శాసనసభ్యులు ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు . గాజువాక మండల రెవెన్యూ కార్యాలయంలో. మండల అధికారి మరియు వీఆర్వో సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వము.. ప్రజలకు సంపూర్ణ న్యాయం చేయాలని లక్ష్యంతో జీవో నెంబర్ 45 జీవో నెంబర్ 30 ఆదేశాలు ఇచ్చిందన్నారు. వార్డు సచివాలయంలో ఉన్నటువంటి వీఆర్వోలు మరియు ప్లానింగ్ సెక్రటరీలు చిన్న చిన్న అంశాలు సాకులుగా చూపకుండా పారదర్శకత్వం ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన కోరారు.. గాజువాక భూ సమస్య కు శాశ్వతంగా పరిష్కరించాలని. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్. గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. 79 వార్డ్ కార్పొరేటర్ రౌత్ శ్రీనివాసరావు. మండల సిబ్బంది పాల్గొన్నారు .

# విజ్ఞాన్ దువ్వాడలో స్విచ్‌గేర్ టెక్నాలజీపై ఇండస్ట్రీ ఇన్‌సైట్స్ సెషన్



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ , డిసెంబర్ 23**: విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆటోనమస్, దువ్వాడలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో స్విచ్‌గేర్ టెక్నాలజీ అంశంపై ఇండస్ట్రీ ఇన్‌సైట్స్ సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐఈఈఈ వీఐఐటీ స్టూడెంట్ బ్రాంచ్, ఈఈఈ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ సొసైటీ ఐఈఎస్ మరియు ఐఈఈఈ పవర్ అండ్ ఎనర్జీ సొసైటీ పీఈఎస్ సహకారంతో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి డా. కె. కె. దీపిక, ఆర్. గణేష్, డా. ఎం. ఎల్. ఎస్. సాయి కుమార్, డా. చందు నాయక్, డా. సుబేందు శేఖర్ సాహూ , బి. దివాకర్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో 120 మంది విద్యార్థులు మరియు 15 మంది అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సెషన్‌కు వనరుల వ్యక్తిగా సీమెన్స్ ఇండియా లిమిటెడ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అన్వేష్ ముట్టా, ప్రముఖ విఘ్నాన్ పూర్వ విద్యార్థి, పాల్గొన్నారు. ఆయన స్విచ్‌గేర్ టెక్నాలజీకి సంబంధించిన మౌలికాంశాలు, వినియోగాలు మరియు తాజా అభివృద్ధులుపై విశదంగా వివరించారు. అలాగే పవర్ సిస్టమ్‌లలో రక్షణ, నియంత్రణ మరియు భద్రతలో స్విచ్‌గేర్ పాత్రను వివరించి, ఇండస్ట్రీ ప్రమాణాలు, రియల్‌టైమ్ ఇండస్ట్రీ అనుభవాలు, అలాగే ఆధునిక స్విచ్‌గేర్ వ్యవస్థల్లో కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ వినియోగంపై అవగాహన కల్పించారు.

సీమెన్స్‌లో ఉన్న ఉద్యోగ అవకాశాలు మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌కు ఉన్న విస్తృత భవిష్యత్ అవకాశాలుపై కూడా ఆయన మాట్లాడారు. అనంతరం నిర్వహించిన పరస్పర చర్చా కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూదన రావు, ఈఈఈ విభాగాధిపతి డా. పూడి శేఖర్, అధ్యాపకులతో కలిసి విద్యార్థులతో ఆయన నిర్వహించిన విలువైన సహకారం మరియు ప్రేరణాత్మక పరస్పర చర్చకు గుర్తింపుగా అన్వేష్ ముట్టాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంకాడ పంచాయతీలో పర్యటించిన టీడీపీ నాయకులు

* గ్రామ సమస్యలపై ఆరా!



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 23**:సంకాడ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలను జీకే వీధి టీడీపీ మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు, సంకాడ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు సందర్శించారు. వాసువాడ, బచ్చులగొంది, గోవాడ, కుమ్మరపల్లి, డింగిరాయి గ్రామాల్లో పర్యటించి గ్రామస్తుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. వాసువాడ నుంచి బచ్చులగొంది వెళ్లే రోడ్డు పనులకు గతంలో రూ.18 లక్షలు మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని వాసువాడ గ్రామస్తులు తెలిపారు. అలాగే కొత్తూరు నుంచి గోవాడ వెళ్లే రోడ్డుపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పనులు చేపట్టడం లేదని గోవాడ గ్రామస్తులు వాపోయారు. కుమ్మరపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ కనీసం కుమ్మరపల్లి బ్రిడ్జి వద్ద సీసీ ర్యాంప్ అయినా వేస్తే రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని కోరారు. ఈ సమస్యలన్నింటినీ పాడేరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి దృష్టికి తీసుకెళ్లి, సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, జనసేన పంచాయతీ అధ్యక్షులు ఊలం ఈశ్వరరావు, యూనిట్ ఇన్‌చార్జి మామిడి చంటిబాబు, పెస ఉపాధ్యక్షులు లోచల భీమరాజు, పెస కార్యదర్శి ఊలం బాబురావు, టీడీపీ నాయకులు దేశగిరి గంగాధర్, మామిడి నాగేంద్ర, దేశగిరి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పి వి నరసింహారావుకు కాంగ్రెస్ శ్రేణులు నివాళి



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 23**
దేశ మాజీ ప్రధాని పి వి నరసింహారావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాండవ గాయత్రి ఆధ్వర్యంలో గవర్నర్ బంగ్లా దగ్గర ఉన్న ఆయన కాంశ్య విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు పూల మాల వేసి నివాళి అర్పించారు, ఈ సందర్బంగా నాయకులు ఆయన పాలన దక్షితను, దేశాన్ని ఆర్థిక సంస్కారణాలతో పరుగులు పెట్టించిన విధానాన్ని కొనియాడారు, పీవీ బహు భాష కోవిడుడని అన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి, దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కేవీ సూర్యనారాయణ, సీనియర్ నాయకులు కస్తూరి వెంకటరావు, గుర్రం కనకరాజు, భోగవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 48 వార్డులో అభివృద్ధి పనులను పరిశీలించిన గంకల కవితా అప్పారావు యాదవ్

* నూతన సంవత్సరం ముందుగా నూతనంగా వార్డుని తయారు చేస్తున్న గంకల కవిత అప్పారావు యాదవ్



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 23:** జీవీఎంసీ 48 వ వార్డు కొండవాలు ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో పలుచోట్ల జరుగుతున్న డ్రైనేజీలు, కాలువలు, రోడ్లు,కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను నేరుగా పరిశీలించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.పనులను పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అభివృద్ధి పనులను పరిశీలించి వార్డులో దోమలు ఎక్కువగా ఉన్నాయని, సీజనల్ వ్యాధులు ప్రబలకొండ ఉండేందుకు మలేరియా డిపార్ట్మెంట్ అధికారులు కలిసి ఫాగింగ్ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48వ వార్డులో చేపడుతున్న గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన వినతులను పరిశీలించి జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి జీవీఎంసీ మేయర్,కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వార్డు ప్రజల సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా వార్డులో గల కొండ ప్రాంతంలో డ్రైనేజీలు, కాలువలు, రోడ్లు, నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పలుచోట్ల కాలువలు,గెడ్డలు మరమ్మతులు జరగాయని ఆ విషయం తన దృష్టికి వచ్చిందని తక్షణమే జీఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాలని కోరడం జరిగిందని వాటిలో కొంతమేర అభివృద్ధి పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని,వార్డులో దోమలు ఎక్కువగా ఉన్నాయని గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో ఫిర్యాదు అందిందని, సీజనల్ వ్యాధులు ప్రబలకొండ ఉండేందుకు మలేరియా డిపార్ట్మెంట్ అధికారులు కలిసి ఫాగింగ్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని,వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గంకల కవితా అప్పారావు యాదవ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా వార్డు అంతటా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి ప్రజల నుంచి పలు వినతలను స్వీకరించి తక్షణమే ఫోన్ లో అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారం చేయాలని సూచించారు.ఈ వార్డు అభివృద్ధికు నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్న కార్పొరేటర్ గంకల కవితా అప్పారావు యాదవ్ కు వార్డు ప్రజలు హర్షధ్వనులు తెలిపారు.

# రోబోటిక్ సర్జరీలతో కిడ్నీ చికిత్సలో కొత్త ప్రమాణాలు- ఏఐఎన్ యూ విశాఖ ముందడుగు

* విశాఖలో ఏర్పాటుచేసిన ఏఐఎన్యూ ఆస్పత్రి
* యూరాలజీ శస్త్రచికిత్సలలో సరికొత్త మైలురాయి



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 23** ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా యూరాలజీ, నెఫ్రాలజీ రంగాల్లో శస్త్రచికిత్సల కోసం ప్రత్యేకంగా రోబోను ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్ఐయూ) ప్రవేశపె ప్రవేశపెట్టింది. విశాఖపట్నంలోని తమ ఆస్పత్రిలో ఈ రోబోను ఏర్పాటుచేయడం ద్వారా యూరాలజీ, నెఫ్రాలజీ శస్త్రచికిత్సలలో అత్యంత కచ్చితత్వాన్ని సాధించడంలో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఇప్పటికే చాలా సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సింగిల్ స్పెషాలిటీ కిడ్నీ ఆస్పత్రిగా పేరొందిన ఏఐఎనూ ఇప్పుడు అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీని ప్రవేశపెట్టడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు సిద్దమైంది.
రోగుల దృష్టికోణంలో చూస్తే అత్యాధునిక యూరాలజికల్ చికిత్సలన్నీ ఒకేచోట లభిస్తాయి ఆధునిక రోబోటిక్ టెక్నాలజీతో సహా ఏఐఎవయూలో అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వాటిలో రోబోటిక్ ప్రొస్టేట్ సర్జరీలు, సంక్లిష్టమైన యూరలాజికల్, రీకన్స్ట్రక్టివ్ చికిత్సలు, పిల్లల యూరాలజీ సర్జరీలు, పాక్షిక నెఫ్రక్టమీ, కిడ్నీ మార్పిడులు ఉన్నాయి.
ఇప్పుడు రోబో చేరికతో విశాఖలో అత్యంత సమగ్ర యూరాలజీ ఆస్పత్రిగా ఏఐఎనీయూ నిలిచింది. కొత్తతరం రోబోటిక్ సర్జరీ టెక్నాలజీతో అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను సైతం సర్జన్లు 3డి హైడెఫినీషన్ వ్యూతో, పదిరెట్లు పెద్దగా చూస్తూ చేతి వణుకు లేకుండా మనుషుల చేతి కంటే అసాధారణ కచ్చితత్వంతో శస్త్రచికిత్సలు చేయగలరు. దీనివల్ల రోగులకు చిన్నపాటి కోతలు, నొప్పి లేకపోవడం, త్వరగా కోలుకోవడం, మంచి ఫలితాలు ఉంటాయి. ఇప్పటివరకు యూరాలజీ రంగంలో చిన్న కోతలతో చేసే శస్త్రచికిత్సలే ఉండగా, వాటిని ఈ రోబో విధానం పునర్నిర్వచించింది. ఇక్కడ పలువురు సర్టిఫైడ్ రోబోటిక్ సరజన్లు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, ఆధునిక పరీక్షలు, ప్రత్యేకమైన పెరిఆపరేటివ్ బృందం ఉండడంతో సత్ఫలితాలు సాధ్యమవుతున్నాయి. దీనివల్ల యూరాలజీ, కిడ్నీ సమస్యలకు రోబోటిక్ సర్జరీల కోసం ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల వాసులు ఇక పెద్దనగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదు.
ప్రొస్టేట్ క్యాన్సర్ సర్జరీలు, రాడికల్ ప్రోస్టేటెక్టమీ, పాక్షిక, రాడికల్ నెక్టమీ, పైలో పాస్టీ, యూరెటరిక్ రీఇంప్లాంటేషన్, బ్లాడర్ సర్జరీలు, యూరేటెరిక్ స్ట్రిక్చర్ రీకన్స్ట్రక్షన్, సంక్లిష్టమైన కన్స్ట్రక్టివ్ యూరాలజీ, పిల్లల రోబోటిక్ యూరాలజీ సర్జరీలు ఇక్కడి రోబోటిక్ సర్జరీ వ్యవస్థతో సాధ్యమవుతాయి.
ఈ సందర్భంగా విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ, "విశాఖపట్నంలోని ఈ కిడ్నీ ఆస్పత్రిలో అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీని ప్రవేశపెట్టడం అనేది నాణ్యమైన వైద్యచికిత్సల అందుబాటులో కొత్త శకం అవుతుంది. అత్యాధునిక వైద్య రంగంలో విశాఖ పురోగతిని ఇలాంటి అత్యాధునిక టెక్నాలజీలు రుజువు చేస్తాయి. కిడ్నీ చికిత్సల్లో రోబోటిక్ విధానం వల్ల రోగులకు సురక్షితమైన చికిత్సలు, తక్కువ అసౌకర్యం, వేగంగా కోలుకోవడం సాధ్యమవుతాయి" అన్నారు.
రోబో ఆవిష్కరణ సందర్భంగా ఏఐఎనీయూ విశాఖ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆంద్రాలజిస్ట్, యూరో ఆంకాలజిస్ట్, లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ జి రవీంద్రవర్మ మాట్లాడుతూ, ఈ అత్యాధునిక సామర్థ్యంతో మేం సంక్లిష్టమైన సర్జరీలను కూడా అత్యంత కచ్చితత్వంతో చేయగలం. రోగికి నొప్పి తగ్గుతుంది, మచ్చలు ఉండవు, త్వరగా కోలుకుంటారు. ప్రొస్టేటిక్ క్యాన్సర్ కేసుల్లో, ముఖ్యంగా రాడికల్ ప్రొస్టేటెక్టమీ చేయాల్సి వచ్చినప్పుడు ఓపెన్ శస్త్రచికిత్సల కంటే కణితిని అత్యంత కచ్చితంగా తీయగలం రక్తస్రావం తగ్గుతుంది. ఆస్పత్రిలో ఉండాల్సిన సమయం తగ్గుతుంది, త్వరగా కోలుకుంటారు. మా ఆస్పత్రి అభివృద్ధిలో ఈ రోబోటిక్ ప్లాట్ఫాం చేర్చడం ఒక సరికొత్త మైలురాయి. మరింత కచ్చితత్వం, భద్రతతో చికిత్సల్లో అత్యున్నత ప్రమాణాలు దీనివల్ల సాధ్యమవుతాయి. దాంతో రోగులకు నాణ్యమైన జీవితం లభిస్తుంది. అని తెలిపారు.
ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, యూరో ఆంకాలజిస్ట్, లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ అమిత్ సాప్లే మాట్లాడుతూ, "సంక్లిష్టమైన సమస్యలకు చేసే చికిత్సల తీరును రోబోటిక్ సర్జరీలు సమూలంగా మారుస్తాయి. దీనివల్ల సర్జన్లు రోగులకు అసాధారణ ఫలితాలు అందించడంతో వారు త్వరగా కోలుకుంటారు" అన్నారు.
ఈ ఆవిష్కరణ గురించి ఆస్పత్రి సీఈఓ సందీప్ గూడూరు మాట్లాడుతూ, "విశాఖ ఏఐఎనయూలో రోబోటిక్ సిస్టమ్ ప్రవేశపెట్టడంతో అత్యున్నత సాంకేతిక విషయంలో మా నిబద్ధత తెలుస్తుంది. ఏఐఎన్యూలో సాంకేతిక అభివృద్ధి లక్ష్యం ఒకటే.. రోగులకు మెరుగైన చికిత్సలు అందించడం. రోబోటిక్ విధానంలో మరింత సురక్షితమైన, తక్కువ నొప్పిగల శస్త్రచికిత్సలు అందుతాయి. రోగులు త్వరగా కోలుకుని, సాధారణ జీవితం గడపగలరు" అని చెప్పారు.

## వార్డు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం



కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ

**విశాఖ తూర్పు,పెన్ పవర్,డిసెంబరు23**:జీవీఎంసీ 13వార్డు దీనదయాళ పురం గ్రామంలో స్థానిక సమస్యలపై గ్రామ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఈరోజు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ,వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,జీవీఎంసీ అధికారులు స్థానిక నాయకుల తో కలిసి పర్యటించి సిసి రోడ్లు,కాలువలను వీధి దీపాలు,త్రాగునీటి సమస్యలను గుర్తించిన స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సమస్యలను తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు,దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
వార్డు పర్యటనలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి,వడిసెల శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## చిన్న అగ్రహారం,పెద్ద అగ్రహారం పాఠశాలలకు భవనాలకు నిధులు మంజూరు చేయాలి

* మాజీ మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ముక్కలి రాములమ్మ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 23:** మండలంలోని జీకే వీధి పంచాయతీ చిన్న అగ్రహారం పెద్ద అగ్రహారం గ్రామాల పాఠశాలలకు పాఠశాల భవనాలకు నిధులను అధికారులు విడుదల చేయాలని జీకే వీధి మాజీ టిడిపి మండల అధ్యక్షురాలు ముక్కలి రాములమ్మ అధికారులను కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కోశాధికారి తగ్గి శ్రీరాములు, తెలుగు యువత మండల ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్, మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ టిడిపి నాయకులు సలిమితి బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

## డి.జి.పి అవార్డ్‌కు ఎంపికైన గోపాలపట్నం హెడ్ కానిస్టేబుల్ బోనేల వీర్రాజు

* హెడ్ కానిస్టేబుల్ ను అభినందించిన సీఐ, ఎస్ఐలు, ఇతర సిబ్బంది



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 23 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ అందించే ప్రతిష్టాత్మక డి.జి.పి కమెండేషన్ డిస్క్ అవార్డ్‌కు గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బోనేల వీర్రాజు ఎంపికైనట్లు గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎల్.ఎస్. నాయుడు సోమవారం వెల్లడించారు. పోలీస్ శాఖలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రతి సంవత్సరం ఈ అవార్డులను ప్రదానం చేస్తారని ఆయన తెలిపారు. 2025 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డి.జి.పి) సోమవారం ఈ అవార్డుల జాబితాను ప్రకటించారని పేర్కొన్నారు. కేసుల దర్యాప్తులో సమర్థత, విధి నిర్వహణలో అంకితభావం, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం, అలాగే నిరంతరం మెరుగైన సేవలు అందించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని హెడ్ కానిస్టేబుల్ బోనేల వీర్రాజును ఈ గౌరవానికి ఎంపిక చేయడం అభినందనీయమని ఇన్స్పెక్టర్ ఎల్.ఎస్. నాయుడు అన్నారు. వీధి నిర్వహణలో చురుకైన పాత్ర పోషించడమే కాకుండా, మంచి సర్వీస్ రికార్డు కలిగిన సిబ్బందిని ప్రోత్సహించడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు.
ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బోనేల వీర్రాజును స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎల్. సన్యాసినాయుడు, ఎస్సై రామారావు, ఎస్ఐ మరియ్యా మరియు గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది హృదయపూర్వకంగా అభినందించారు. ఈ అవార్డు ఆయనకు మరింత ఉత్సాహాన్ని కలిగించి, భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ సేవలు అందించేందుకు ప్రేరణగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## చింతపల్లిలో 2005 - 06 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులతో మధుర జ్ఞాపకాల పంచుకోలు



**చింతపల్లి,పెన్ పవర్, డిసెంబర్ 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఆనాటి తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమ విద్యా జీవితం ప్రారంభ దశలో మార్గదర్శకులుగా నిలిచిన గురువులతో మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు. ఆ విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసి, ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో వేర్వేరు వృత్తుల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు, విద్యార్థినులు తమ గురువులను ఆహ్వానించి, తామే చదువుకున్న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు కలిసి తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. గడచిన ఇరవై ఏళ్లలో తమ జీవితాల్లో చోటుచేసుకున్న అనుభవాలు, మార్పులను గుర్తు చేసుకుంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని మరింత స్మరణీయంగా మలిచారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు, ప్రస్తుతం నర్సీపట్నం, చింతపల్లి మండలాల విద్యా శాఖ అధికారులు పిడి కెవిఎల్ నారాయణ(ఎంఈఓ), గెమ్మెల బోడం నాయుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు కసా వెంకట రమణ, గాజుల ప్రభాకర్, రమణమూర్తి, డ్రాయింగ్ మాస్టర్ బాలాజీ,హిందీ మాస్టర్ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైసీపీ నేత బిడిజన అప్పారావును పరామర్శించిన జీకే వీధి వైసీపీ నేతలు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 23**:కొయ్యూరు మండలం మల్లవరం గ్రామంలో ఇటీవల బైక్ ప్రమాదానికి గురైన కొయ్యూరు వైసీపీ మండల అధ్యక్షులు, డౌనూరు ఎంపీటీసీ శ్రీ బిడిజన అప్పారావును మంగళవారం జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా అప్పారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వారు, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజలకు, పార్టీకి మళ్లీ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి వైసీపీ మండల ఉపాధ్యక్షులు రీమల బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణరావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు



# కార్పొరేట్‌లకు ప్రభుత్వ భూముల దోపిడీ

* కూటమి పాలనపై ప్రజా ఆగ్రహం
* విశాఖలో వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపణలు వైసీపీలోకి వంద మంది చేరిక



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 23 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికొ దిలేసి కార్పొరేట్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులకు కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను దారా దత్తం చేస్తోందని విశాఖ దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుప ల్లి గణేష్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు. మంగళవారం ఆసీల్ మెట్ట పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు వంద మంది ఆయన సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ఏర్పాటు కోసం కృషి చేస్తే, నేటి కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నించడం ప్రజలను తీవ్రంగా ఆందోళనకు గురి చేస్తోంద న్నారు. దీని వల్ల పేదలకు ఉచిత వైద్యం దూరమవుతుందని ఆరోపించారు. ప్రజా సమ స్యలను పట్టించుకోకుండా కూటమి నేతలు స్వప్రయోజనాలకే పరిమితమయ్యారని విమ ర్శించిన ఆయన, రాష్ట్ర అభివృద్ధి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత తప్పకుండా వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

వైసీపీలో వంద మంది చేరిక 30వ వార్డు ప్రెసి డెంట్ దశమంతులు మాణిక్యాలరావు ఆధ్వ ర్యంలో, విశాఖ దక్షిణ నియోజకవర్గం 30వ వార్డు రెల్లి వీధి ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకురాలు యార్ణమ్మతో పాటు వంద మంది వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్టీఐ సెక్రటరీ దశమంతుల చిన్ని, జిల్లా ఆర్టీఐ ప్రెసిడెంట్ వడ్డాది దిలీప్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కోన శంకర్, సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ, వార్డు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సంతోషి, బంగారు బాబ్జి, వేణు, రమేష్, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల యేసు, గౌస్, గోవింద్ రాజ్, నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరిపై మిన్నంటిన ఆధ్యాత్మిక శోభ

* వైభవంగా శ్రీ స్వామివారి దేవస్థానంలో 'పగల్‌పత్తు' ఉత్సవాలు



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 23 :**
ప్రపంచ ప్రఖ్యాత వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో ధనుర్మాస అధ్యయనోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో భాగంగా సింహగిరిపై నేడు 'పగల్‌పత్తు' ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరావు, పర్యవేక్షణాధికారి బి.సత్య శ్రీనివాస్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. స్వామివారి కైంకర్యాలు సకాలంలో జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

ఆలయ స్థానాచార్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ టి.పి. రాజగోపాల్ దివ్య నేతృత్వంలో పగల్‌పత్తు ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ద్రవిడ వేదంగా ప్రసిద్ధిగాంచిన నాలాయిర దివ్య ప్రబంధ పఠనంతో సింహగిరి ప్రాంగణం భక్తి పరవశంతో పులకించిపోయింది.

మంగళవారం ఉదయం స్వామివారి సన్నిధిలో 8వ పాశురం "కీళ్ వానమ్ వెళ్ళెన్ఱు%ఱ%" పఠనం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.పి. రాజగోపాల్ పాశురం యొక్క అంతరార్థాన్ని భక్తులకు విశదీకరించారు. గోదాదేవి తన చెలికత్తెలను మేల్కొల్పుతూ భగవంతుని చేరడానికి చేసే విన్నపం సకల జీవరాశులకు మార్గదర్శకమని వివరించారు. పాశుర వైభవం, పగల్‌పత్తు ఉత్సవ విశిష్టతపై చేసిన వ్యాఖ్యానం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది.


ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గూడపర్తి శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు మరియు ఇతర అర్చక బృందం కలిసి శాస్త్రోక్తంగా నిర్వహించారు. నాదస్వరాల మంగళధ్వనుల మధ్య వేదమంత్రోచ్చారణతో స్వామివారికి విశేష అర్చనలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. స్వామివారు దివ్య ఆభరణాలు, సువర్ణ కాంతితో కూడిన పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు.

పగల్‌పత్తు ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు గోవింద నామస్మరణతో తరించారు. వైకుంఠ ఏకాదశికి ముందుగా వచ్చే ఈ పది రోజుల ఉత్సవాలు మోక్షప్రదాయకమని, ఈ సమయంలో అప్పన్న స్వామివారి దర్శనం చేసుకోవడం పూర్వజన్మ సుకృత ఫలమని భక్తులు విశ్వసిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, వేద పండితులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ధనుర్మాస ఉత్సవాలతో సింహగిరి ఆధ్యాత్మిక వెలుగులతో విరాజిల్లుతోంది.

## నగరానికి క్రిస్మస్ శోభ

**విశాఖ తూర్పు, పెన్ పవర్, డిసెంబర్ 23:** క్రిస్మస్ సందర్భంగా నగరంలో పలు దేవాలయాలు విద్యుత్ అలంకరణలతో పండుగ వాతావరణంలో సందడిగా మారాయి. క్రిస్టమస్‌కు సంబంధించిన వ్యాపారాలు జోరందుకున్నాయి. కొనుగోలుదారులతో మార్కెట్ సందడిగా మారింది.




## మహిళా ఉద్యోగుల భద్రతకు జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు



అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీలో అవగాహన సదస్సు నిర్వహణ

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 23 :** మహిళా ఉద్యోగుల భద్రత, రక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ కీలక చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఈ. శ్రీనివాసులు పర్యవేక్షణలో జరిగింది. సదస్సులో వన్ స్టాప్ సెంటర్ ఎస్పై పి.రాములమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలకు సంబంధించిన చట్టాలు, హక్కులు, రక్షణ చర్యలపై విస్తృతంగా వివరించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు భద్రతా కవచంలా పనిచేసే 'శక్తి' మొబైల్ యాప్ ను ప్రతి మహిళ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా నిమిషాల్లోనే పోలీసు సహాయం అందుతుందని, మహిళల భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యతని స్పష్టం చేశారు.

అలాగే, నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, ఓటీపీలు పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. వేధింపులకు గురయ్యే మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 181 ద్వారా వన్ స్టాప్ సెంటర్‌లో లభించే ఉచిత న్యాయ, వైద్య, మానసిక కౌన్సెలింగ్ సేవల గురించి ఎస్పై రాములమ్మ వివరించారు. "భయం వీడి ఫిర్యాదు చేయండి" అంటూ అధికారులు మహిళలకు ధైర్యం నింపారు. కార్యాలయంలో గానీ, బయట గానీ ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారివివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం మహిళా ఉద్యోగులు వ్యక్తపరిచిన సందేహాలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. ఈ అవగాహన సదస్సులో బ్రాండిక్స్ కంపెనీ ప్రతినిధులు, అలాగే అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఆత్మీయ సమావేశం

### పథకాలు పారదర్శకంగా అమలు చేయాలని ఎమ్మెల్యే గణబాబు సూచన

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 23 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం, గోపాలపట్నం నందు "డిన్నర్ విత్ ఆఫీసర్స్ అండ్ క్యాడర్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో జరిగి, 90, 91వ వార్డుల సచివాలయం సిబ్బంది, క్యాడర్‌తో కలిసి ఆత్మీయ వాతావరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయి పారదర్శకతతో ప్రజలకు అందేలా సచివాలయం సిబ్బంది కృషి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు తప్పనిసరిగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పథకాలపై జారీ అయిన జీవోలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వార్డ్ స్థాయిలో ఉన్న శానిటేషన్, వాటర్ సప్లై వంటి మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

ప్రజలతో నిత్యం మమేకమై పనిచేసే సచివాలయం వ్యవస్థ మరింత బలపడాలని, ప్రభుత్వ, ప్రజల మధ్య నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా సమావేశాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత మౌర్యసింహ, జోనల్ కమిషనర్లు రాము, శంకరరావు, 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వాటర్ సప్లై డీఈ వీరయ్య పాల్గొన్నారు. అలాగే



కూటమి నేతలు నారిపిన్ని సత్తిరాజు, శరగడం అరుణ్ కుమార్, బంగారు తులసిరామ్, బొడ్డేటి విజయ్, దాడి రమేష్ నాయుడు, జ్యోతి బాబీ, నరవ అనూష, పట్నాల అరుణ్ కుమార్, కొల్లి అప్పారావు, ఉప్పెటి శివ, కుమార్, నాగు, నరేంద్ర తదితరులు హాజరయ్యారు. అదేవిధంగా రెవెన్యూ, జివిఎంసి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, బూత్ స్థాయి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశం అధికార యంత్రాంగం మరియు పార్టీ క్యాడర్ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసిన సందర్భంగా నిలిచింది.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీఎల్ఏ కమిటీ సభ్యులు

### తోట త్రిమూర్తులు, బండారు శ్రావణి దేవస్థానం సాంప్రదాయబద్ధంగా ఆహ్వానం





**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 23 :** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవమైన సింహగిరిపై కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం ఏపీఎల్ఏ కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు, బండారు శ్రావణి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సభ్యులను దేవస్థానం సంప్రదాయబద్ధమైన మర్యాదలతో ఘన స్వాగతం పలికింది. ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారితో పాటు ఇతర అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, సాదరంగా స్వాగతించారు. అనంతరం ఆలయ ఆచార సంప్రదాయాలను అనుసరిస్తూ భక్తుల కోరికలు తీర్చే కల్పవృక్షంగా ప్రసిద్ధిగాంచిన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, తన మొక్కులు చెల్లించుకున్నారు. తరువాత అంతరాలయంలో వెలసిన సింహాద్రి అప్పన్న శ్రీ స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో త్రిమూర్తులు, శ్రావణికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈఓ స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ధనుర్మాస ఉత్సవాల పవిత్ర సందర్భంలో సింహగిరి క్షేత్రాన్ని దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఆలయ ప్రాశస్త్యం, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యాల పెంపునకు దేవస్థానం చేపడుతున్న చర్యలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నగర్లో కాలువలు, రోడ్ల సమస్యలపై విన్నపం

* 89వ వార్డ్ కార్పొరేటర్ను కలిసిన సింహాద్రి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 23 :**
భగత్ సింగ్నగర్ ఓహెచ్‌పీఈ (పోర్టు) కో–ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ఉడా లే–అవుట్‌లో నెలకొన్న కాలువలు, రోడ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భగత్ సింగ్నగర్ కోలనీ వాసుల తరపున శ్రీ సింహాద్రి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ కి విన్నపం సమర్పించారు. కోలనీలో కొంతమేర కాలువల నిర్మాణం జరిగినప్పటికీ పూర్తి స్థాయిలో కాలువలు పూర్తికాకపోవడంతో వాడుక నీరు, వర్షపు నీరు ఇళ్ల మధ్యనే నిల్వ ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ పరిస్థితి వల్ల దోమల బెడద పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రత్యేకంగా భగత్ సింగ్నగర్ కోలనీలోని ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వీధిలో మొదటి ఎడమ వైపు లైన్లో రెండు వైపులా కాలువలు లేకపోవడం వల్ల తీవ్ర అసౌకర్యం ఏర్పడుతోందని తెలిపారు. అలాగే గవర్నమెంట్ హైస్కూల్ మెయిన్ రోడ్డులో స్కూల్ దాటిన తరువాత నుండి యల్లపువానిపాలెం మూడు గుళ్ల వరకు ఎడమ వైపున కాలువ నిర్మాణం లేక నీరు నిల్వ ఉంటోందన్నారు. ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నుండి వైఎస్ఆర్ నగర్ వైపు ఎడమ భాగంలో కూడా కాలువ నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు.

రోడ్ల సమస్యలపై కూడా అసోసియేషన్ దృష్టి సారించింది. గవర్నమెంట్ హైస్కూల్ వెనుక భాగం నుండి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ప్రక్కనుండి యల్లపువానిపాలెం మూడు గుళ్లకు వెళ్లే రోడ్డును అనుసంధానం చేయాలని కోరారు.

శివాలయం ముందు ఎడమ వైపున కొంత భాగం రోడ్డు పెండింగ్‌లో ఉండటంతో దానిని వెనుక సైడ్ రోడ్డుతో కలపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శివాలయానికి వెళ్లే రోడ్డుకు అనుసంధానంగా ఉన్న మూడు వీధుల్లో సుమారు 13 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్లు, కాలువల నిర్మాణం కారణంగా దిగువకు వెళ్లి పూర్తిగా పాడైపోయాయని తెలిపారు. ఈ మూడు వీధుల రోడ్లను మళ్లీ కొత్తగా నిర్మించాలని కోరారు. ఈ సమస్యలన్నింటినీ పరిశీలించి తక్షణమే కాలువలు, రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని శ్రీ సింహాద్రి వెల్ఫేర్ అసోసియేషన్ కార్పొరేటర్ ని కోరింది.

## అనకాపల్లి జిల్లా పోలీసులకు డీజీపీ కమెండేషన్ డిస్క్ 2025 అవార్డులు

14 మందికి గౌరవం, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందనలు



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 23 :** విధి నిర్వహణలో అంకితభావం, సమర్థతతో విశేష సేవలు అందించిన అనకాపల్లి జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర స్థాయి గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) వారి ఆధ్వర్యంలో ప్రకటించిన ప్రతిష్టాత్మక 'డీజీపీ కమెండేషన్ డిస్క్%–%2025' అవార్డులకు అనకాపల్లి జిల్లా నుంచి మొత్తం 14 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. ఈ అవార్డుల్లో 3 సిల్వర్ డిస్క్‌లు, 11 బ్రాంజ్ డిస్క్‌లు ఉండటం విశేషం. నేర నియంత్రణ, ప్రజా భద్రత, దర్యాప్తు, ఇంటెలిజెన్స్, ఐటీ కోర్ తదితర విభాగాల్లో ప్రతిభ కనబరిచినందుకు వీరిని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

సిల్వర్ డిస్క్ అవార్డు గ్రహీతలు..

ఎల్. అప్పారావు (పిసి–2340), సబ్బవరం పోలీస్ స్టేషన్, వై. నరసింహమూర్తి (పిసి–255), కె.డి.పేట పోలీస్ స్టేషన్, కె.రమణ (పిసి–418), మునగపాక పోలీస్ స్టేషన్.

బ్రాంజ్ డిస్క్ అవార్డు గ్రహీతలు..

వై. తారకేశ్వర రావు, ఎస్.ఐ – కె.డి.పేట పోలీస్ స్టేషన్, బి.సురేష్ బాబు, ఎస్.ఐ – ఐటీ కోర్, జిల్లా పోలీస్ కార్యాలయం, బి.అప్పారావు, ఏఎస్ఐ–886, కొత్తకోట పోలీస్ స్టేషన్, బి. శ్రీనివాసరావు, హెచ్‌సీ–1528 – సబ్బవరం పోలీస్ స్టేషన్ ప్రధాని, ఎం.హేమంత కుమార్, హెచ్‌సీ–1544 డిసిఆర్బి, ఎస్.వరాహబాబు, హెచ్‌సీ – 1486 డిఎస్బి, కె.చిరంజీవి, హెచ్‌సీ–2003, కె.డి.పేట పోలీస్ స్టేషన్, బి. సత్యనారాయణ, పీసీ–2331, పరవాడ పోలీస్ స్టేషన్, బి.గోవిందరావు, పీసీ–462, ఐటీ కోర్
పి.ఎస్.జి.పవన్ కుమార్, పీసీ–409, పి.ఆర్.పేట పోలీస్ స్టేషన్, ఏ.ఎస్. కృష్ణమూర్తి, ఏఆర్‌పీసీ–2573, డీఏఆర్.

ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసిన మా సిబ్బందికి ఈ గౌరవం దక్కడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణం. ఇదే ఉత్సాహంతో ప్రజల భద్రత కోసం మరింత నిబద్ధతతో పని చేయాలని తెలిపారు. అవార్డులు పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు, సహోద్యోగులు అభినందనలతో ముంచెత్తారు. ఈ అవార్డులు జిల్లా పోలీస్ బలగానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## విశాఖపట్నం ఆర్కే హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పద్మనాభం సచివాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం.

**పద్మనాభం, పెన్ పవర్, డిసెంబర్ 23 :** పద్మనాభం మండలంలో సచివాలయం వద్ద డిసెంబర్ 24 బుధవారం నాడు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్కే హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడున్నర గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం ఉంటుందని నిపుణులైన వైద్యులతో బిపి షుగర్ మరియు అన్ని రకముల స్త్రీల సమస్యలు, హెర్నియా, థైరా యిడ్ , రొమ్ము సమస్యలు, వెరికోస్ వెయిన్స్ , కాలిన గాయాలు , షుగర్ పుండ్లు, జీర్ణ కోస, గ్యాస్టిక్ సమస్యలు, పైల్స్ , ఫిషర్స్ , ఫిస్టులా మొదలగు అన్ని సమస్యలు చూడబడును. కావున ఈ ఉచిత శిబిరాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## కరాటే ఛాంపియన్షిప్ లో స్వర్ణ పథకాలతో మెరిసిన గిరి విద్యార్థులు-కరాటే మాస్టర్ కే సురేష్.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 23.** కరాటే ఛాంపియన్షిప్ లో గిరి విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి స్వర్ణ రజిత పథకాలతో మెరిసారు. కాకినాడ జిల్లా సామర్లకోట 4వ నేషనల్ విక్టోరియా సోటోకాన్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ ఆంధ్రప్రదేశ్ 2025 లో ముంచింగిపుటు మండలం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బాలురుబి1 విద్యార్థులు కరాటే లో సత్తా చాటి పథకాలు సాధించినట్లు కపు కన్ కరాటే క్లబ్ బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డన్ కరాటే మాస్టర్ కే సురేష్ తెలిపారు. మంగళవారం ఆయన పాత్రికేయులకు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో చదువుతున్న విద్యార్థి జరెల విష్ణువర్ధన్ 40 కేజీల కట విభాగంలో స్వర్ణ పథకంతో పాటు కుమిటే విభాగంలో రజత పథకం సాధించాడన్నారు. 45 కేజీల కటా విభాగంలో సీసా దిల్సంత్ స్వర్ణ పథకం సాధించడన్నారు. అల్లంగి విష్ణువర్ధన్ 35 కేజీల కాటా విభాగంలో స్వర్ణ పథకం సాధించాడనీ, అదేవిధంగా కుర్తాడి సంజీవ్ బాబు 30 కేజీల కాటా విభాగంలో స్వర్ణ పథకం సాధించాడనీ పేర్కొన్నారు. కోటియా మణికంఠం 25 కేజీల కాట విభాగంలో స్వర్ణ పథకం, పాంగి అజయ్ ప్రసన్న కుమార్ 45 కేజీల కాటా విభాగంలో రజత పథకం, వంతల కృష్ణ 45 కేజీల కాటా విభాగంలో రజిత పథకం, కే చంద్రకాంత్ పడల్ 75 కేజీల కాటా తో పాటు కుమిటె విభాగలలో వెండి పతకాలను సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా జీ నవీన్ కుమార్ 60 కేజీల విభాగంలో రజతపథకం గెలుపొందారనీ, సల్లంగి వెంకటప్రసాద్ 55 కేజీల సీనియర్ బ్రౌన్ బెల్ట్ కట విభాగం లో వెండి పథకం, కుమిటె విభాగంలో రజత పథకం సాధించాడన్నారు. మఋగూరు వెంకట్ రావు 55 కేజీల కాటా విభాగం లో సిల్వర్ పథకం సాధించాడనీ, రుంజాల సూర్య ప్రకాష్ సీనియర్ బ్లాక్ బెల్ట్ 55 కేజీల కటా విభాగంలో రజత పథకం సాధించారన్నారు. పెరియ ఆనందరావు 55 కేజీల విభాగం లో స్వర్ణ పథకం సాధించాడనీ కరాటే మాస్టర్ కే. సురేష్ తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో విద్యార్థులతల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ఏఓబీలో మావోయిస్టులకు ఎదురుదెబ్బ

- ఒడిశాలో 22 మంది మావోయిస్టుల లొంగుబాటు
- లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తాం : డీజీపీ యోగేష్ బహదూర్ కురానియా



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 23:**ఏజెన్సీ – ఒడిశా సరిహద్దు ప్రాంతం (ఏఓబీ)లో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం 22 మంది మావోయిస్టులు ఒడిశా డీజీపీ యోగేష్ బహదూర్ కురానియా ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆరుగురు మావోయిస్టు డివిజనల్ కమిటీ సభ్యులు, 15 మంది ఏరియా కమిటీ సభ్యులు, ఒక మావోయిస్టు సభ్యుడు ఉన్నారని డీజీపీ తెలిపారు. వీరిపై మొత్తం రూ.2 కోట్లు 18 లక్షల 25 వేల రివార్డు ఉందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులు తమ వద్ద ఉన్న ఆయుధాలను అధికారులకు అప్పగించారు. వాటిలో ఒక ఏకే%–%47 తుపాకీ, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్, మూడు 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు తో పాటు ఇతర సామగ్రి ఉన్నట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు హింసా మార్గాన్ని విడిచిపెట్టి జనప్రవంతిలోకి రావడం అభినందనీయమని డీజీపీ యోగేష్ బహదూర్ కురానియా పేర్కొన్నారు. లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునరావాసం కల్పించి, సాధారణ జీవితం గడపడానికి అవసరమైన సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు

## అన్నవరం నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ కె. సాయిరామ్ బాధ్యతలు



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 23 :** చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని అన్నవరం పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కె.సాయిరామ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం బాధ్యతలు చేపట్టిన తొలి పోస్టింగ్ ఇదే కావడం విశేషం. ?ఇప్పటివరకు అన్నవరం ఎస్సైగా విధులు నిర్వహించిన వీరబాబు, చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన సాయిరామ్‌కు స్టేషన్ సిబ్బంది, స్థానికులు అభినందనలు తెలిపారు. ?బాధ్యతలు స్వీకరించిన అనంతరం సాయిరామ్ విలేకరులతో మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ?గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ?చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

?పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెంపొందించడమే తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ?మొదటి పోస్టింగ్‌లోనే పట్టుదలగా పనిచేసి, ప్రజల మన్ననలు పొందాలన్న లక్ష్యంతో నూతన ఎస్సై సాయిరామ్ అన్నారు,

# విశాఖలో ఘనంగా పీసా మహోత్సవ్ ప్రారంభం



**గిరిజన సంస్కృతి – క్రీడలకు వేదికగా పోర్టు స్టేడియం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 23 :**విశాఖపట్నంలోని పోర్టు స్టేడియం వేదికగా నిర్వహిస్తున్న రెండు రోజుల పీసా మహోత్సవ్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. కేం ద్ర పంచాయతీ రాజ్ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీ రాజ్ ఌ గ్రామీ ణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, అంతర్జా తీయ ఆర్చరీ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీ త జ్యోతి సురేఖ ముఖ్య అతిథులుగా పాల్గొని మహోత్సవాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల గిరిజనులు ఏర్పాటు చేసిన 68 స్టాళ్లను అతిథులు లాంఛనంగా ప్రారంభించా రు. స్టాళ్లలో ప్రదర్శించిన గిరిజన ఉత్పత్తులు, సంప్రదాయ వంటకాలను పరిశీలించి గిరిజన కళానైపుణ్యాలను ప్రశంసించారు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, మధ్య ప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన గిరిజన మహి ళలు కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, మంగళ గిరి – వెంకటగిరి చీరలు, చేనేత ఉత్పత్తులు, సంప్రదాయ ఆహార పదార్థాలు, బాంబూ చికెన్ తదితర వస్తువులను ప్రదర్శనలో ఉంచారు.

ఉత్కంఠభరితంగా ఖేలో ఇండియా కబడ్డీ పోటీలు ఖేలో ఇండియా కబడ్డీ పోటీల్లో 10 రాష్ట్రాల నుంచి మొత్తం 18 జట్లు పాల్గొన్నా యి. ఇందులో పురుషుల జట్లు 10, మహిళల జట్లు 8 ఉన్నాయి. రసవత్తరంగా సాగిన పోటీల్లో పురుషుల విభాగంలో మధ్యప్రదేశ్ జట్టు విజేతగా నిలవగా, ఒడిశా రన్నర్‌గా నిలిచింది. తెలంగాణ, గుజరాత్ జట్లు మూడో స్థానాన్ని దక్కించుకున్నాయి. మహిళల విభాగంలో జార?ండ్ జట్టు విజేతగా నిలవగా, మధ్యప్రదేశ్ రన్నర్‌గా నిలిచింది. మహారాష్ట్ర, ఒడిశా జట్లు మూడో స్థానంలో నిలిచాయి.

ఆర్చరీ పోటీల్లో ప్రతిభా ప్రదర్శన ఆర్చరీ క్రీడా పోటీల్లో 8 రాష్ట్రాలకు చెందిన 20 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషుల వ్యక్తిగత విభాగంలో జార?ండ్‌కు చెందిన కృష్ణా పింగువా గోల్డ్ మెడల్ సాధించగా, రాజస్థాన్‌కు చెందిన బద్రీలాల్ మీనా సిల్వర్ పతకం, జార?ండ్‌కు చెందిన దినేష్ ముర్ము బ్రాంజ్ మెడల్ గెలుచు కున్నారు. మహిళల వ్యక్తిగత విభాగంలో రాజస్థాన్‌కు చెందిన ఖుషీ నసోమా గోల్డ్ మెడల్ సాధించగా, జార?ండ్‌కు చెందిన అనురాధ కుమారి సిల్వర్, ఒడిశాకు చెందిన అంబికా పాండే బ్రాంజ్ మెడల్ సాధించారు. విజేతలకు బుధవారం పోర్టు కళావాణి ఆడిటోరియంలో జరిగే ముగింపు వేడుకలో బహుమతులు అందజేయనున్నారు. సాంస్కృతిక క్రీడా విన్యాసాలతో సందడి సాయంత్రం క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన నమూనా క్రీడా పోటీల్లో పది రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు వివిధ విన్యాసాలు, నైపుణ్యాలను ప్రదర్శిం చారు. అధికారులు, క్రీడాకారులు, గిరిజనులు ఉత్సాహంగా పాల్గొనడంతో మహోత్సవ ప్రాంగణం సందడిగా మారింది.

## పూర్ణా మార్కెట్ అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలవాలి



**రూ.50 లక్షల నష్టం ప్రభుత్వ సహాయం కోరిన వాసుపల్లి గణేష్ కుమార్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 23 :**విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని పూర్ణా మార్కె ట్‌లో అర్ధరాత్రి చోటుచేసుకున్న అగ్నిప్రమా దంలో నష్టపోయిన వ్యాపారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వాసు పల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. అగ్నిప్ర మాదం జరిగిన వెంటనే పార్టీ శ్రేణులతో కలిసి సంఘటన స్థలాన్ని వాసుపల్లి గణేష్ కుమార్ సందర్శించి, బాధిత వ్యాపారులను పరామర్శిం చారు. ప్రమాదానికి గల కారణాలు, నష్టపోయి న సామాగ్రి వివరాలను ఆయన ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో పూజా సామాగ్రి విక్రయించే 16 దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయని, సుమారు రూ.50 లక్షల విలువైన సరుకు బూడిదైపోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన తెలిపారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారని చెప్పారు. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం జరగడంతో ప్రాణ నష్టం జరగకపోవడం ఊరట కలిగించే విషయమని పేర్కొన్నారు. అయితే దుకాణా ల్లోని సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతై, వ్యాపారులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన వ్యాపారులకు తగిన నష్టపరిహారం అందించి, వారికి అండగా నిలవాలని వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు.

ఈ కార్యక్రమంలో 35వ వార్డు ప్రెసిడెంట్ కనక రెడ్డి, జిల్లా సెక్రటరీ అభిరెడ్డి అదివిష్ణు, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, సౌత్ పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్ సుధా, గంగాధర్, నగేష్, బతుల రాము, ఈశ్వరరావు, ఇషు, బేవార మహేష్, తాడి రవితేజ, 36వ వార్డు ప్రెసిడెంట్ మహమ్మద్ షకీల్, స్టేట్ కల్చరల్ వింగ్ సెక్రటరీ సాగర్‌తో పాటు దక్షిణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్‌కు అనుసంధానంగా మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులు వేగవంతం చేయాలి

- భీమిలి ఎమ్మెల్యే గంటా



**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 23 :**భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాది జూన్ నాటికి సిద్ధమయ్యే నేపథ్యంలో, దానికి అనుసంధానంగా ఉన్న మాస్టర్ ప్లాన్ రో డ్లు కూడా గడువులోగా అందుబాటులోకి రావా లని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్ప ష్టం చేశారు. ఈ దిశగా వీఎంఆర్డీఏ అధికారులు పనులు మరింత వేగవంతం చేయాలని సూచిం చారు. మంగళవారం వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్‌తో కలిసి పాత అడివివరం జంక్షన్ నుంచి గండిగుండం వరకు కొనసాగుతున్న రోడ్డు విస్త రణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ రోడ్డులో రెండు ప్రాంతాల్లో విస్తరణకు ఆటంకా లు ఏర్పడుతున్నాయని అధికారులు వివరించ గా, వాటిని త్వరగా పరిష్కరించాలని గంటా ఆదేశించారు. అడివివరం – గండిగుండం రోడ్డుపై ప్రయాణించే వాహనాలు సర్వీస్ రోడ్డు ద్వారా హైవేకు వెళ్లాల్సి రావడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రూ.175 కోట్ల వ్యయంతో భీమిలి నియోజకవర్గంలో మొత్తం 26.72 కిలోమీటర్ల పొడవున ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. చిప్పాడ – పోలిపల్లి, నేరెళ్లవలస – తాళ్లవలస, బోయపాలెం – కాపులుప్పాడ,గంభీరం – గంభీరం హైవే, గంభీరం – శివశక్తినగర్, గంభీరం – పరదేశి పాలెం రోడ్లు కూడా నిర్ణీత కాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వీఎంఆర్డీఏ అధికారులు తెలిపారు. రామవరం లే అవుట్ పనుల పరిశీలన వీఎంఆర్డీఏ అభివృద్ధి చేస్తున్న రామవరం లే అవుట్‌ను ఎమ్మెల్యే గంటా, కమిషనర్ తేజ్ భరత్ సందర్శించారు. ల్యాండ్ పూలింగ్ కింద సేకరించిన భూముల్లో లే అవుట్ పనులు వేగంగా చేపట్టాలని సూచించారు. ఎంఐజీ హౌసింగ్ కోసం సేకరించిన 260 ఎకరాల్లో ముందుగా రైతుల కోసం 80 ఎకరాల్లో పనులు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. 200 గజాల విస్తీర్ణంతో, 80 అడుగుల రోడ్డుకు ఆనుకుని ఒకే ప్రాంతంలో ప్లాట్లు కేటాయించాలని రైతులు కోరగా, కమిషనర్ అంగీకరించారు. చంద్రంపాలెం హైస్కూల్ ఆట స్థలం అభివృద్ధి చంద్రంపాలెం హైస్కూల్‌లో ఆట స్థలం అభివృద్ధి పనులను కూడా ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. వర్షాకా లంలో మైదానంలో నీరు నిలిచిపోతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధుల కింద దివీస్ సంస్థ ద్వారా రూ.కోటి కేటాయిం పుతో ఆట స్థలాన్ని ఆధునీకరిస్తున్నామని తెలిపారు. నీరు నిలిచిపోకుండా సమర్థవం తమైన డిజైన్ రూపొందించాలని సూచించారు.

ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ సంగీత్ మాధుర్, వీఎంఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంగుటూరులో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహణ



**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 23:**ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతదేశ మాజీ ప్రధానులు శ్రీ చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవం, అలాగే మాజీ ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. రాజా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ, చౌదరి చరణ్ సింగ్ గారు రైతుల సంక్షేమానికి జీవితాంతం అంకితమై రైతు బాంధవుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. అలాగే శ్రీ పి.వి. నరసింహారావు గారు చేపట్టిన ఆర్థిక సంస్కరణల వల్లే దేశం ఆధునిక భారతదేశంగా ఎదిగిందని ఆయన అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా ఆదర్శ రైతు శ్రీ గద్దె రత్నాజీ గారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మాజీ ప్రధానులకు ఘన నివాళులు అర్పించారు. కావాలంటే దీన్ని ఇంకా కుదించి, లేదా హెడింగ్ స్టైల్ మార్చి, లేదా ఫోటో క్యాప్షన్ కూడా రాసి ఇస్తాను.

## విశాఖలో ఘనంగా పీసా మహోత్సవం- 10 కె రన్ లో పాల్గొన్న గబులంగి గణేష్




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,డిసెంబర్ 23:**విశాఖపట్నంలో ఘనంగా పీసా మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. పంచాయతీల విస్తరణ షెడ్యూల్ ఏరియాలలో భాగంగా, పీసా చట్టం 1996 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా ఈ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో జీ.కే వీధి మండల పీసా ఫోరం కార్యదర్శి గబులంగి గణేష్ పాల్గొన్నారు. ఆర్కే బీచ్ నుంచి సుమారు 10 కిలోమీటర్ల దూరం అధిగమించి హాజరైనందుకు గణేష్ ఆనందం వ్యక్తం చేశారు.

విశాఖపట్నం పోర్టు స్టేడియంలో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామ స్వరాజ్ వర్క్‌షాపులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు స్థానికులకే కాక, ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా ఆకర్షణగా మారాయని గణేష్ పేర్కొన్నారు. పేసా కార్యవర్గ సభ్యులకు కూడా ఈ కార్యక్రమంలో అవకాశం కల్పిస్తే బాగుండేదని అన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగింపు దారుణం..!

- కాంగ్రెస్ నాయకుల నిరసన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 23:**జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును ప్రక్షాళన పేరుతో తొలగించడం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. సీలేరు హై స్కూల్ గ్రౌండ్‌లో గాంధీ విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన నిరసనలో వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీలేరు దారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీలకు చెందిన కాంగ్రెస్ నాయకులు హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును నిలుపుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ“జాతీయ ఉపాధి హామీ పథకంలో దశాబ్దాలుగా ఉనికిలో ఉన్న మహాత్మా గాంధీ పేరును తొలగించడం అన్యాయం. ప్రధాని నరేంద్ర మోదీ ఇతర దేశాల పర్యటనలో ఎక్కడ వెళ్ళినా గాంధీజీ ఫోటో ముందు నమస్కరిస్తున్నారని, అయితే దేశంలోనే ఉన్న పథకంలో పేరు తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు” అని అన్నారు. నిరసన కార్యక్రమంలో జీకే వీధి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొన్ను, దుప్పులవాడ, గుమ్మిరేవులు మాజీ సర్పంచ్లు అల్లంగి రాజు, పూజారి బాబూరావు, నాయకులు పోతురాజు మల్లుదొర, కొర్రా రాంబాబు, సత్తిబాబు, శ్యాంసన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నంలో ఈ చర్యలు చేపడుతోంది అని విమర్శించారు.

# కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ - పీజీ 2026- 27

- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం
- జనవరి 14 చివరి తేదీ
- మార్చి 2026లో పరీక్షలు




**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ 23:**కేంద్ర విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్–పీజీ 2026–27 విద్యాసంవత్సరానికి సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని కర్ణాటక కేంద్ర విశ్వవిద్యాలయం డీన్, ప్రొఫెసర్ వెంకట రమణ దొడ్డి తెలిపారు. దరఖాస్తులు స్వీకరించే చివరి తేదీ జనవరి 14 కాగా, పరీక్షలు మార్చి 2026లో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

కలబురగిలోని కర్ణాటక కేంద్ర విశ్వవిద్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 14 నుంచి కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్%–%పీజీ 2026–27కు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహిస్తుందని చెప్పారు. అభ్యర్థులు జనవరి 14, 2026 రాత్రి 11.50 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, పరీక్ష ఫీజు చెల్లింపుకూ అదే చివరి తేదీ అని స్పష్టం చేశారు.

దరఖాస్తుల్లో సవరణలు చేసుకునేందుకు జనవరి 18 నుంచి 20 వరకు అవకాశం కల్పిస్తామని, పరీక్ష కేంద్రాల వివరాలు తరువాత ప్రకటిస్తామని తెలిపారు. హాల్ టికెట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుల కోసం %ట్ట్రజూం://వఞఖఎం.ఝ.అఐఎ.ఐఅ/ఏబవ.జూన్త్ర%/ లేదా %ఞఞఞ.ఝ.ఖఎ.ఐఅ% వెబ్‌సైట్లను ఉపయోగించవచ్చని, పూర్తి వివరాలు కర్ణాటక కేంద్ర విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ %ఞఞఞ.ఎబన.ఖఎ.ఐఅ%లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్%–%పీజీ పరీక్షలు దేశవ్యాప్తంగా కేంద్ర విశ్వవిద్యాలయాలు మరియు ఇతర పాల్గొనే విశ్వవిద్యాలయాల కోసం నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ వెంకట రమణ దొడ్డి తెలిపారు. ప్రస్తుతం ఇంగ్లీష్, హిందీ, ఎకనామిక్స్, హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జర్నలిజం, కెమిస్ట్రీ, ఫిజిక్స్, జియోగ్రఫీ, జియాలజీ, సైకాలజీ, ఎం.కామ్, ఎంబీఏ, ఎల్ఎల్ఎం, బీఎడ్, ఎంఎడ్, ఎంటెక్, మ్యూజిక్ తదితర పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ఈ విద్యాసంవత్సరంలో కర్ణాటక కేంద్ర విశ్వవిద్యాలయం ఐదు కొత్త కోర్సులను ప్రారంభించిందని తెలిపారు. అవి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో ఎం.ఏ., బోటనీ, జూలాజీ, స్టాటిస్టిక్స్ అండ్ డేటా అనలిటిక్స్‌లో ఎం.ఎస్.సి., అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్‌లో ఎం.టెక్ కోర్సులని వివరించారు.

అధిక భాగం పీజీ కోర్సుల్లో ప్రవేశ సామర్థ్యం 30 సీట్లు కాగా, ఎంబీఏలో 60 సీట్లు, ఎం.ఎడ్ మరియు బి.ఎడ్ కోర్సుల్లో చెరో 50 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఎం.టెక్ కోర్సుల్లో 50 శాతం సీట్లు
కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్%–%పీజీ
ద్వారా, మిగిలిన 50 శాతం సీట్లు గేట్ ద్వారా భర్తీ చేస్తారని పేర్కొన్నారు.

ప్రస్తుతం అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల ఆరవ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు, ఐదవ సెమిస్టర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి పీజీ కోర్సులో మొత్తం సీట్లలో మూడు సీట్లు ఆర్థికంగా బలహీన వర్గాల కోసం కేటాయిస్తామని, అలాగే ఓ బి సి ఎస్సి, ఎస్సీ ఎస్టీ అన్ రిజర్వ్ వర్గాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయని చెప్పారు.

కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్%–%పీజీ పరీక్షలు దేశవ్యాప్తంగా 292 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు, అందులో 16 కేంద్రాలు విదేశాల్లో ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం సహా పలు నగరాల్లో పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. కర్ణాటక కేంద్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం అందుబాటులో ఉందని, అలాగే ఆర్థికంగా బలహీనమైన విద్యార్థులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందించే వివిధ స్కాలర్‌షిప్‌లను పొందే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

# లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రాలను పంపిణీ చేసిన డాక్టర్ కందుల



**అల్లిపురం పెన్ పవర్ డిసెంబర్ 23:**ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద సబ్బవరం మండలం గంగవరం ప్రాంతంలో ఎన్టీఆర్ కాలనీకి సంబంధించి 46 మంది లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రాలను విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అందజేశారు.

అల్లిపురం నేరెళ్ల కోనేరు డాక్టర్ కందుల నాగరాజు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సొంతింటి కల నిజం చేయాలని కోటి సర్కార్ తీసుకున్న నిర్ణయం మేరకు నేడు 46 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేయడం జరిగింది అన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం సొంత ఇంటి కల నిజం చేయడంలో ముందుందని తెలియజేశారు.

ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటుందని పేర్కొన్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వరుసగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తుందని వెల్లడించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంతో పోలిస్తే నేటి ఎక్కువగా ప్రభుత్వం ప్రజలకు ఎక్కువగా మంచి చేస్తుందని తెలిపారు. పార్టీలు కచ్చితంగా అన్ని వర్గాలకు చేయూతనందిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని వెల్లడించారు.

ఈ క్రమంలో విశాఖ అభివృద్ధి కూడా జోరందుకుందని తెలిపారు.

దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 32వ వార్డు అభివృద్ధికి కూడా తన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఎం.ఎం.నాయుడు, రాజశేఖర్, కృష్ణమూర్తి, కేదార్ లక్ష్మి, ఎంఎల్ఎన్ రావు ,వెంకట్ లక్ష్మి, కృష్ణ కే.అప్పారావు, వై.ఆది బాబు, సిపిఐ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గాదెలబురుగులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జెడ్పీ చైర్పర్సన్

- రాష్ట్ర కూటమి ప్రభుత్వం కొత్తగా చేసింది ఏమీ లేదు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 23.**మండలంలోని ఏనుగురాయి పంచాయతీ, గాదెలబురుగు గ్రామంలో 5 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలకు కొత్తగా చేసింది ఏమీ లేదని, ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తవుతున్న కనీసం ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని పేర్కొన్నారు. వైసిపి హయాంలో తీసుకొచ్చిన పెన్షన్లే కూటమి ప్రభుత్వం అందిస్తుందని, అందులోనూ కొన్ని తగ్గించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక ఇంటి నిర్మాణానికైనా ఒక్క ఇటుక అయినా వేయలేదని ఆమె ఎద్దేవా చేశారు. కొత్తవి నిర్మించకపోయినా పాత వాటికి కూడా బిల్లుల చెల్లించలేదని, ఈ విషయంలో ప్రజలంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సుభద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరగం నర్సింగరావు, ఎంపిటిసి మజ్జి సుబ్బలక్ష్మి, సుజన కోట సర్పంచ్ రమేష్, వార్డు మెంబర్ జమున, వైఎస్ఆర్సిపి నాయకులు జల్లిపల్లి మూర్తి, సన్యాసిరావు, తిరుపతిరావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమావేశం..రాబోవు రోజులకు..మీ శుభ సంకేతం... రాష్ట్ర విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

**పెన్ పవర్ తాడేపల్లిగూడెం , డిసెంబర్ 23:**కూటమి ప్రభుత్వ తాడేపల్లిగూడెం నియోజకవర్గం అన్ని పార్టీల నాయకుల సహాయ సహకారాలతో తలపెట్టి విజయవంతంగా నిర్వహించిన ప్రతి కార్యకర్తకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం మండలం కొండాలమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి జనసేన తెలుగుదేశం పార్టీ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు, అధికారులు, పాత్రికేయులు విశేషంగా విచ్చేసి పండుగ వాతావరణం లో సంక్రాంతి ముందుగానే వచ్చేసింది అన్నట్టు జరిగిందని ఆయన అన్నారు. రాబోవు రోజులను రానున్న ఎన్నికలకు కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ పిలిచిన ప్రతి ఒక్కరు హాజరయ్యారని ఆయన చెప్పారు. అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. జనసేన యువనాయకులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ ఆత్మీయ సమావేశంలో పాల్గొని విందును ఆస్వాదించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఒక కార్యక్రమం విజయవంతం కావాలంటే ఎందరో కష్టం ఉంటుందని వారందరికీ నా వందనాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తన వెన్నంట ఉన్నారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు, పత్సమట్ల ధర్మరాజు, గోవిందరావు, తోట గోపి, ఈతకోట తాతాజీ,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, పుల్లా బాబి, అడపా ప్రసాద్, తోట రాజా, పరిమి రవికుమార్ , పట్నాల రాంపండు,కసిరెడ్డి మధులత, వాడపల్లి సుబ్బరాజు, బేతిన సాయి గిరిధర్, రామ్ లక్ష్మణ్, పాతూరి రాంప్రసాద్ చౌదరి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఏడువారాల వెంకటేశ్వర స్వామి దర్శనం -అన్న దాన పథకానికి భక్తులు విరాళం




**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 23:**ధర్మసౌభాగ్య సమన్వయం "దర్శనం పాపనాశనం, దానం భవబంధ విమోచనం"
అనే శాస్త్రోక్త భావనను ప్రతిబింబిస్తూ, ఏడువారాల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుండి భక్తులు విశేషంగా తరలివస్తున్నారు.
మంగళవారం స్వామివారి ఆలయ సన్నిధిలో విశిష్ట పూజా కార్యక్రమాలు వేదోక్త మంత్రోచ్చారణలతో ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి వసంత మండపంలో జరిగిన అష్టోత్తర నిత్య కళ్యాణ మహోత్సవంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి దివ్య ప్రసాదాలను స్వీకరించారు.

అనంతరం ఆలయ సన్నిధిలో నిరంతరం నిర్వహించబడుతున్న అన్నప్రసాద స్వీకరించారు.

"అన్నదానం మహాదానం" అనే సనాతన ధర్మసూత్రాన్ని ఆచరణలో నిలిపారు. ఈ సందర్భంగా అన్నదాన పథకానికి భక్తులు విరాళాలు సమర్పించారు.

తెలంగాణ రాష్ట్రం, నిజాంపేట్ %–% హైదరాబాద్‌కు చెందిన బొందిలి భరద్వాజ్ సింగ్ వారి కుటుంబ సభ్యులు 36,000 రూ, అలాగే నిడదవోలు మండలం, సమేశ్రగూడెం కు చెందిన విజ్ఞాన్ వికాస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వారు కుటుంబ సభ్యులతో కలిసి 25,000 రూ, అన్నదాన పథకానికి విరాళంగా అందజేశారు.

వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారి శ్రీనివాస్ స్వామివారి దివ్య చిత్రపటాన్ని బహూకరించి కృతజ్ఞతలు తెలిపారు.

# వస్తు సేవలు వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ డి సునీత.



ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, 23 డిసెంబర్:** వస్తు సేవలు వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు.జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ అధ్యక్షతన వస్తు సేవల వినియోగం పై కళాశాల వాణిజ్య విభాగ అధ్యాపకులు వి. రామ రావు , డా. బంగార్రాజు అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒక దేశం ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులు కీలక పాత్ర వహిస్తారని, తయారు అయ్యే వస్తువులు కానీ, సేవలను వినియోగదారులు వాడకుంటే , ఉత్పత్తిదారులకు ఉత్పత్తి చేయడానికి ప్రేరణనే ఉండదని అన్నారు. ఆర్థిక రంగం, వ్యాపార రంగం , ప్రచార రంగాలలో వినియోగ దారుడు కీలక భూమిక పోషిస్తాడని అటువంటి వినియోగ దారుని హక్కులు పరిరక్షించే భాద్యత కంపెనీలు, వస్తు ఉత్పత్తి సంస్థల పై ఉందని అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం భారతదేశంలో 1986 డిసెంబర్ 24న అమల్లోకి వచ్చిందని అన్నారు. ఆ రోజు నుంచి ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారని అన్నారు.సాంకేతికత పెరగడంతో డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, టెలి మార్కెటింగ్ తదితరాలు అందుబాటులోకి వచ్చాయని ,దీంతో వినియోగదారుల కోసం కేంద్ర ప్రభుత్వం పాత చట్టం స్థానంలో 2019లో కొత్త రక్షణ చట్టం రూపొందించింది అన్నారు. 2020 జులై 20 నుంచి ఇది దేశమంతటా అమల్లోకి వచ్చిందని. 'వినియోగదారుడా మేలుకో' అనే నినాదంతో వినియోగదారుల వ్యవహారాలు ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందని విద్యార్థులు ఈ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు . ఈ కొత్త చట్టంలో ఈ కామర్స్ నిబంధనలు తీసుకురావడంతో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలకు కూడా ఇది వర్తించనుందని అన్నారు. జిల్లా స్థాయిలో కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిషన్ ఉంటుందని , వస్తు సేవల్లో లోపాలు జరిగితే ఈ కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, న్యాయవాది సాయం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.రూ.5 లక్షలు విలువైన వస్తుసేవల వరకు సంబంధించిన కేసులలో ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించనక్కర్లేదని, చట్ట ప్రకారం కేసు నమోదైన 120 రోజుల్లోపు తీర్పులు వెలువరిస్తారని వివరించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పుపై అసంతృప్తి ఉంటే రాష్ట్ర కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని దేశంలో ఎక్కడ వస్తువు కొన్నా, ఎక్కడ సేవా లోపం ఉన్నా ఆ వినియోగదారుడు నివసించే లేదా ఉద్యోగం చేసే జిల్లా కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని , .రూ. 50 లక్షలు విలువైన వస్తుసేవలకు సంబంధించిన కేసుల వరకు జిల్లా స్థాయిలో విచారిస్తారని రూ. 50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు విలువజేసే కేసులను రాష్ట్ర కమిషన్‌లో విచారిస్తారని,రూ. 2 కోట్ల విలువ కన్నా పైన ఉంటే జాతీయ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాలని తెలియజేశారు. విద్యార్థులందరు మోసపోకుండా వినియోగ దారుల హక్కుల పై అవగాహన కలిగి తోటి వారికి కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు, కె. సురేష్. డా. శివప్రసాద్. డా. ఎస్కే మదీనా, వీరభద్ర రావు, శ్రీలక్ష్మి,డా. కె,మేరి రొసిలిన పుష్పా సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అవిడిలో రైతులకు యూరియా సరఫరా సవ్యంగా కొనసాగుతోంది

**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్23:**కొత్తపేట నియోజకవర్గంలోని అవిడి గ్రామంలో రైతులకు అవసరమైన యూరియా ఎరువు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని నాయకులు స్పష్టం చేశారు. కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలు,సొసైటీ బ్యాంకులలో యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు.రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని,వైసీపీ నాయకులు చేస్తున్న రాజకీయ ప్రలోభాలను నమ్మవద్దని ఈ సందర్భంగా కోరారు.అవిడి సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు సూరవరపు రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ,రైతులకు ఎరువుల కొరత లేదని,అవసరమైన మేరకు యూరియా సరఫరా కొనసాగుతోందని చెప్పారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు నిద్రమత్తు వీడి వాస్తవాలను గుర్తించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో అవిడి సొసైటీ బ్యాంక్ ప్రతినిధులు రామారావు,జనసేన పార్టీ నాయకులు అడపా ఆనంద్,తోరాటి నారాయణమూర్తి, చిల్లి ప్రసాద్,సూరవరపు వెంకటేశ్వరరావు,చింతా సుబ్రహ్మణ్యం,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బూసి విష్ణుమూర్తి,చోడపనీడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.అలాగే తెలుగుదేశం,జనసేన, బీజేపీ నాయకులు ,పలువురు రైతులు హాజరై తమ మద్దతు తెలిపారు.రైతులు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని,నేరుగా సొసైటీ బ్యాంకుల ద్వారా యూరియాను పొందాలని నాయకులు సూచించారు.


# అదృశ్యమైన మహిళను బంధువులకు అప్పగించిన న్యూ పోర్ట్ పోలీస్ లు



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 23**
పారిశ్రామిక ప్రాంతం విశాఖ కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి ఐపీఎస్,ఉత్తర్వుల మేరకు, ట్రేస్ కాని మిస్సింగ్ కేసులను పునఃప్రారంభించి, సమగ్రంగా దర్యాప్తు చేయడం జరుగుతోందని ,ఈ క్రమంలో, 2012 సంవత్సరంలో అదృశ్యమైన మహిళ చుక్క కుమారి అప్పటికి వయస్సు సుమారు 20 సంవత్సరాలు కేసును న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ అధికారులు పునఃపరిశీలించి, విస్తృతమైన విచారణ, సాంకేతిక విశ్లేషణ మరియు గోప్య సమాచార ఆధారంగా, సుమారు 13 సంవత్సరాల అనంతరం ఆమెను తెలంగాణ రాష్ట్రంలో గుర్తించడం జరిగిందని ,మహిళను న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, ఆమెను ఆమె రక్త సంబంధిత కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ టి,కామేశ్వరావు తెలిపారు. కేసు ను ఛేదించిన పోలీస్ లను పలువురు మేధావులు ,రాజకీయ నాయకులు ,ప్రజలు అభినందించారు .

# జీవీఎంసీ 5వ జోన్‌లో జనవరి 7న బహిరంగ వేలం

**ఖాళీ దుకాణాలు, కళ్యాణ మండపం, రోడ్ సైడ్ మార్కెట్లకు అవకాశం**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 23 :**
మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపం, రోడ్ సైడ్ మార్కెట్లకు జనవరి 7వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు 5వ జోన్ జోనల్ కమిషనర్ బి. రాము తెలిపారు. ఉదయం 11 గంటలకు జ్ఞానాపురంలో ఉన్న 5వ జోన్ జోనల్ కార్యాలయంలో ఈ వేలం జరగనుందని పేర్కొన్నారు.జోన్–5 పరిధిలోని వార్డు నెంబర్లు 40 నుంచి 63 వరకు ఉన్న ఖాళీ ఆస్తులకు ఈ బహిరంగ వేలం వర్తిస్తుందని తెలి పారు. వార్డు నెం.60లో గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాలు నెం.22, 23, 24, 28, 46, 47, 57, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణం నెం.03, ములగాడ షాపింగ్ కాంప్లె క్స్‌లో దుకాణం నెం.03, ప్రకాష్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణం నెం.05లకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా గుల్లల పాలెం హాకర్ జోన్‌లో బ్లాక్–ఎలోని 4, 5, 6, 8, 14, 15, 16, 18, 19 షాపులకు, బ్లాక్–బి లోని 21 నుంచి 38 వరకు ఉన్న షాపులకు మూడు సంవత్సరాల కాలపరిమితితో వేలం జరుగుతుందని వెల్లడించారు. అలాగే వార్డు నెం.51 (కొత్త వార్డు)లోని మాధవ స్వామి కళ్యాణ మండపానికి మూడు సంవత్సరాల కాలపరిమితితో, గుల్లలపాలెం రోడ్ పక్కన ఉన్న మార్కెట్లకు హాకర్ మండలం ఒక సంవత్సరం కాలపరిమితితో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ) రూపంలో తీసుకురావాలని, ఎస్సీ రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు సంబంధిత కుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని జోనల్ కమిషనర్ సూచించారు. అలాగే వేలంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఆధార్, పాన్ కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం జోన్–5, జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో పని దినాల్లో పర్యవేక్షకులను సంప్రదించాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలు

* కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 23:**ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు.మంగళవారం కాకినాడ నగరంలోని రేచర్లపేటలో 4, 5, 6, 7, 8 డివిజన్లకు సంబంధించిన ప్రజా దర్బార్‌ను నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొని ఆయా డివిజన్ల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ కూడా పాల్గొని ప్రజలను పలకరించారు.అదే విధంగా మధ్యాహ్నం పరలోపేటలోని ఏ.ఎం.జి. స్కూల్ వద్ద 9, 10, 11, 12, 13 డివిజన్లకు సంబంధించిన ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెన్షన్లు, ఇల్లు%-%స్థలాల మంజూరు, ఒంటరి మహిళ పెన్షన్ వంటి వ్యక్తిగత సమస్యలతో పాటు డ్రైనేజీ నిర్మాణం, దోమల నివారణ, వీధి లైట్లు సరిగా వెలగకపోవడం, కుక్కల బెడద వంటి పౌర సమస్యలపై పెద్ద సంఖ్యలో అర్జీలు అందాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డివిజన్ వారిగా నాలుగు డివిజన్లకు ఒకే చోట ప్రజా దర్బార్ నిర్వహించే విధానాన్ని ప్రారంభించామని వెల్లడించారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డు చేసి, తగిన పరిష్కారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్,ఎస్ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీ చరణ్, డీసీపీ కృష్ణారావు, టీపీఆర్వో శైలజ, ఏసీపీ శ్రీధర్, కార్పొరేషన్ సెక్రటరీ లక్ష్మి, కార్పొరేషన్ మేనేజర్ సీతారాం, అకౌంటెంట్ రామశాస్త్రి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదిత్య విశ్వవిద్యాలయంలో తొలి అంతర్జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ సదస్సు కు ఏర్పాటు"



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,23:**అదిత్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఫోరెన్సిక్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్ అంశాలపై 1వ అంతర్జాతీయ సదస్సు ను 2026 మార్చి 13 మరియు 14 తేదీల్లో నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ ప్రో-చాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి తెలిపారు.

సదస్సుకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను నేడు ఆవిష్కరించడంతో పాటూ రిజిస్ట్రేషన్లు 25 %ష్ట్ర% డిసెంబర్ నుంచి ప్రారంభం కానున్నాయి, ఈ సదస్సు ద్వారా దేశ%-%విదేశాల నుంచి అకడమిషియన్లు, పరిశోధకులు, నిపుణులు, విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి తాజా పరిశోధనలు, సవాళ్లు మరియు సాంకేతిక అభివృద్ధిపై చర్చించనున్నారు అని కాన్ఫరెన్స్ చైర్, విలాస్ అనిల్ చవాన్ (అసోసియేట్ డీన్, స్కూల్ ఆఫ్ సైన్సెస్) , తెలిపారు

ఈ కార్యక్రమంలో డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి (డిప్యూటీ ప్రో-చాన్సలర్), డా. రామ శ్రీ (ప్రో వైస్ చాన్సలర్ %-% అకడమిక్స్), డా. ఎ. రమేష్ (ప్రో వైస్ చాన్సలర్ %-% ఇంజినీరింగ్ అండ్ సైన్సెస్), డా. జి. సురేష్ (రిజిస్ట్రార్) పీ.వి. నాగేశ్వరరావు (అసిస్టెంట్ ప్రొఫెసర్) మరియు బి.వి.ఎస్.ఎస్. ఉదయనాథ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్)లు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాడపల్లి పాలకమండలి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పై సమీక్ష



వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ )

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబరు 23 :**వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 29న జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ )మంగళవారం తన నివాసంలో కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ఏర్పాట్లు, ఆహ్వాన పత్రాల పంపిణీ, భక్తులు%-%అతిథులకు అవసరమైన వసతులపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా విభాగాలకు బాధ్యతలను కేటాయించారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థంగా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు (బాబు ) ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం పురపాలక కార్యలయం లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 23.**తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలోని కౌన్సిల్ హాల్ యందు మున్సిపల్ కమిషనర్ శ్రీ యేసు బాబు గారి ఆధ్వర్యం లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ కార్యక్రమం లో తాడేపల్లిగూడెం శాసన సభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో శ్రీమతి ఖతీమ్ కౌసర్ భానో, ఎమ్ ఆర్ ఓ సునీల్ కుమార్ పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియచేశారు. అన్ని మతాలు సమానమే అని అందరూ సమానమే అని అందరూ కలిసికట్టుగా క్రీస్తు చూపించిన ప్రేమ మార్గంలో ముందుకు నడవాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో పురపాలక సంఘం ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు పౌష్టికాహారం పై అవగాహన కలిగి ఉండాలి



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 23:**

జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అంబాజీపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం విద్యార్థులకు అవగాహన సమావేశం కోకో ఫెడ్ చైర్ పర్సన్ అరిగెల బలరామ మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ. ఉదయ భాస్కర్ మాట్లాడుతూ ఆహార భద్రత అదేవిధంగా మంచి పౌష్టికాహారంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నరు. జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించి రక్షణతో ప్రయాణం చేయాలని అన్నారు.

అనంతరం విద్యర్థుల తల్లిదండ్రులకు హెల్మెట్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో

లీగల్ మెట్రాలజీ అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎస్ ఏ పి డి శ్రీమతి జి మమ్మీ, జెడ్పిటిసి బూడిద వరలక్ష్మి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఏ డి ఈ జి. అన్నవరం, వైస్ చైర్మన్ మాలే శ్రీ నివాస్ నగేష్, బీవీ సత్యనారాయణ, ఎం. నాగభూషణం, ఈతకోట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ శాఖ ఎస్సే రైటింగ్, వృకృత్వపు పోటీ ల లో గెలుచుకున్న విద్యార్థులు కు మోమెంటోలు అందచేశారు. అనంతరం పాఠశాల సంస్కృత ఉపాధ్యాయులు శ్రీ దేవరకొండ వెంకటరమణారావుకి ఘనంగా సన్మానం చేశారు.

# డ్రెయినేజీ పూడికతీసారు...

* మట్టిని తరలించడం మరిచారు...
* సిసి రోడ్డు పైనే మట్టి గుట్టలు



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 23:**గ్రామ పంచాయతీ ల పరిపలానలో రహదారులు, డ్రెయినేజీ లను ఆధునికీకరణ చేసి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలి. మాచవరం గ్రామ పంచాయతీ పరిధిలోని నాగాబాత్తుల వారిపాలెంలో డ్రెయినేజీ పూడికతీత పనులను చేపట్టి నెలలు గడుస్తున్నా ఆ మట్టిని తరలించకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ ల పూడికతీత పనులు చేపట్టి నెలలు గడిచాయని మట్టి ని తరలించకపోవడంతో రహాదారి కి అడ్డుగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషిచేయాలని రహదారిపై ఉన్న మట్టి ని తొలగించకపోవడంతో సి సి రోడ్డు పాడైపోతుందని మట్టి ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నివాస ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## పశ్చిమ గోదావరి వండర్స్ గా జిల్లా క్రికెట్ ఉపాధ్యాయులు జట్టు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 23.**పశ్చిమ గోదావరి వండర్స్ గా జిల్లా క్రికెట్ ఉపాధ్యాయులు జట్టు ఆవిర్భవం. ఈ జట్టు కీ కెప్టెన్ గా పెంటపాడు ఎం ఈ వో డాక్టర్ టీవీ రామకృష్ణ నియమితులయ్యారు ప్రతిష్టాత్మకంగా జిల్లా స్థాయి లో క్రికెట్ మ్యాచ్ పెంటపాడు మండలం ఆచంట మండలానికి జరిగిన ఫైనల్ మ్యాచ్ లో అత్యంత ఉత్కంట భరితం గా జరిగిన పోరులో పెంటపాడు మండలం ఉత్తమ ప్రదర్శన ఇచ్చి విజయ దంకా మ్రోగించింది. 10 ఓవర్ల మ్యాచ్ లో తోలుత పెంటపాడు జట్టు 84 పరుగుల చేసింది అనంతరం బ్యాటింగ్ కీ దిగిన ఆచంట జట్టు 61పరు గులు చేసి ఓటమి పాలయ్యింది దీంతో పెంటపాడు మండలం జట్టుని జిల్లా విజేత గా ప్రకటించి క్రీడాకారుల జయ జయ ద్వానాల మధ్య విజేత గా ప్రకటించారు.జట్టు సభ్యులు ఎం ఈ వో టీవీ రామ కృష్ణ శేఖర్ బాబు షరీఫ్ సాయి సతీష్ వెంకట రత్నం కుదుళ్ల నారాయణ రావు సాయి పోచయ్య పాలూరి రామ కృష్ణ కిరణ్ శివ గణేష్ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ విద్యుత్ వినియోగం పొదుపు చేయాలి

* విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. అన్నవరం



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 23:**ప్రతీ ఒక్కరూ విద్యుత్ వినియోగాన్ని పొదుపు చేయాలని తద్వారా కరెంట్ బిల్లులు తగ్గించుకోవాలని,

సోలార్ విద్యుత్ పై అవగాహన చేసుకోవాలని అమలాపురం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. అన్నవరం

సూచించారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం విద్యుత్ పొదుపుపై విద్యార్థులతో నిర్వహించిన వ్యాచరచన, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన 12 మంది విద్యార్థిని విద్యార్థులకు అధికారులు, ప్రతినిధుల మీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా పాల్గొన్న జి. అన్నవరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ ను పొదుపు వినియోగించాలని, విద్యుత్ పొదుపు మన అందరి బాధ్యత అని, విద్యుత్ ను పొదు చేసే దిశగా అందరూ అడుగులు వేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు ఈరోజు నుండే విద్యుత్ ను పొదుపు చేసి భవిష్యత్తు భావితరాలకు వెలుగులు నింపాలని అవసరమైతేనే విద్యుత్ వాడాలని అన్నారు. వెలుతురు ఉన్నచోట లైట్లు నిలుపుదల చేయాలని ఎక్కువ స్టార్ రేటెడ్ కలిగిన విద్యుత్ గృహోపకరణాలు మాత్రమే వాడాలని అన్నారు. సోలార్ విద్యుత్ కొరకు అడుగులు వేయాలని తద్వారా కరెంట్ బిల్లులు తగ్గించుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ పి. కవిత, ఉప ఇంజనీర్ కె.మోహన్ విద్యుత్ శాఖ సిబ్బంది , ఎంఈఓ ఉపాధ్యాయులు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, కోకోఫెడ్ చైర్మన్ అరిగెల బలరామ మూర్తి, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## దుర్గావిద్యుత్ నగర్ ఝాన్సీ లక్ష్మీబాయ్ పార్కు నగరానికి ఆదర్శం

* ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ




**కాకినాడ పెన్ పవర్, డిసెంబర్ 23:**కాకినాడ నగరంలోని దుర్గావిద్యుత్ నగర్‌లో గల ఝాన్సీ లక్ష్మీబాయ్ పార్కు నగరంలోనే అన్ని పార్కులకంటే ఆదర్శంగా నిలుస్తోందని నగర పాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు.మంగళ వారం ఉదయం ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ దుర్గావిద్యుత్ నగర్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దుర్గావిద్యుత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీలోని ప్రధాన డ్రైనేజీ సమస్యలు, పల్లంగా ఉన్న రోడ్లను ఎత్తు చేయాల్సిన అవసరం తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం కాలనీలోని ఝాన్సీ లక్ష్మీబాయ్ పార్కును ఇన్‌చార్జీ కమిషనర్ సందర్శించారు. ఈ పార్కును దుర్గావిద్యుత్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రమదానంతో, స్వయం వనరులతో అభివృద్ధి చేసిన విధానాన్ని నాడు - నేడు ఫ్లెక్సీల ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, దుర్గావిద్యుత్ నగర్‌లోని ఝాన్సీ లక్ష్మీబాయ్ పార్కు కాకినాడ నగరానికి ఆదర్శ పార్కుగా నిలుస్తోందన్నారు. నగరంలోని ఇతర రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూడా తమ ప్రాంతాల్లోని పార్కులను ఇదే విధంగా అభివృద్ధి చేసుకుంటే నగర సౌందర్యం మరింత మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గావిద్యుత్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మూర్తి మాట్లాడుతూ, ఇన్‌చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నగరంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎన్.ఇ. వెంకట్రావు, డీసీపీ కృష్ణరావు, హెల్త్ ఆఫీసర్ డా.పృధ్వీచరణ్, ఈఈ కనకరావు,ఏసీపీ శ్రీధర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు,సచివాలయ సిబ్బంది, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ప్రధానులకు నివాళులు




**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 23 :** పైడిమెట్ట మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం దివంగత మాజీ ప్రధాన మంత్రులకు నివాళులు అర్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మాజీ ప్రధాన మంత్రులు చరణ్ సింగ్, పి.వి.నరసింహారావు చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు చరణ్ సింగ్, పివి నరసింహారావుల గురించి విద్యార్థులకు వివరించారు. డిసెంబర్ 23న చరణ్ సింగ్ జయంతి, పి.వి.నరసింహారావు వర్ధంతి అని చెప్పారు. ఇద్దరూ ప్రధాన మంత్రులుగా చేసిన కాలంలో దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. చరణ్ సింగ్ మన దేశానికి 5వ ప్రధానమంత్రి అని, ఈయన రైతుల విజేత అనే పేరు పొందాడని, భారత రత్న బిరుదు పొందాడని, పి.వి నరసింహారావు బహుభాషా కోవిదుడని, తెలుగువాడని భారతదేశ 9వ ప్రధానమంత్రి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ధర్మాన రాము, విద్యార్థులు ఉన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com